Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 84 విశాఖపట్నం, 06 జనవరి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

పథకాలు అందని వారికి జగన్ శుభవార్త

ముఖ్యమంత్రి జగన్ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీలో 89 శాతం మందికి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ రెండు నెలల కాలంలో కీలక పథకాల అమలుకు నిర్ణయించారు. ఇదే సమయంలో కొత్త పథకాల ప్రకటన పైనా కసరత్తు జరుగుతోంది. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సీఎం జగన్ గుడ్ న్యూస్ చెప్పారు. నేరుగా వారి ఖాతాల్లోకి నిధులు విడుదల చేసారు.

అర్హత ఉన్న అందరికీ లబ్ధి: ఏ పేదవాడు సంక్షేమ పథకాలు అందకుండా ఉండొద్దనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందనివారికి మరో అవకాశమిస్తున్నారు. వారికి కూడా పథకాలు అమలు చేయటం ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోందని చెప్పుకొచ్చారు.

ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఏదైనా కారణం చేత పథకాలు అందకపోతే ఏ ఒక్కరూ కూడా మిస్ కాకుండా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 2021 డిసెంబర్‌లో ఈ కార్యక్రమం మొదలు పెట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి అమలు చేస్తున్నామని

(మిగతా 2లో)

పోలీసుల కళ్ళు కప్పడంలో ఆరితేరిపోయాడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నూకరాజు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఉదయం పూట ఇళ్లలో చొరబడి దొంగతనం చేయడంలో ఆరితేరిపోయాడు. వివిధ కేసుల్లో జైలుకు కూడా వెళ్ళాడు. అయితే జైలు నుంచి కోర్టుకు తీసుకెళుతున్న క్రమంలో పోలీసుల కళ్ళు కప్పి ఒకసారి పారిపోయాడు. పట్టుకుని జైల్లో పెట్టారు. మళ్ళీ అదే సీన్. పోలీసుల కళ్ళు గప్పి పారిపోయాడు. అయినా ఏమాత్రం తగ్గలేదు. మూడు నెలల కాలంలో అనకాపల్లి జిల్లాలో దూకుడు పెంచాడు.

పరవాడ సిఐ ఈశ్వరరావు, అనకాపల్లి క్రైమ్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పిల్ల నూకరాజు (33) గతంలో వ్యాపారం చేసుకునేవాడు. ఆ తర్వాత చెడు వ్యసనాలకు అలవాటు

(మిగతా 2లో)

దేశంలో రోజు రోజుకు విజృంభిస్తున్న కరోనా - కీలక విషయాలు వెల్లడించిన కేంద్రం

దేశంలో మరోసారి కరోనా డేంజర్ బెల్స్ మ్రోగిస్తోంది. చాప కింద నీరులా మెలమెల్లగా వ్యాపిస్తోంది. గత 24గంటల్లో దేశంలో 761 మందికి కరోనా సోకినట్లు, 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో 4334 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు తాజాగా కేంద్రం తెలిపింది. చనిపోయిన 12 మందిలో కేరళకు చెందిన వారు ఐదుగురు కాగా, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు ఉన్నారు. ప్రస్తుతం కేసులతో పాటు మరణాలు కూడా పెరిగిపోతున్నాయి.

ఇది చాలా మందిని ఆందోళనకు గురిచేస్తోంది. కొత్తగా వచ్చిన జేఎన్.1 వేరియంట్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి ప్రభుత్వాలు. దేశంలో ఇప్పటి వరకూ కొవిడ్ బారిన పడి చనిపోయిన వారి సంఖ్య 5,33,385గా నమోదైంది. ప్రస్తుతం కరోనా మరణాల రేటు 1.18గా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. మొన్నటి వరకూ క్రిస్మస్, న్యూఇయర్ వేడుకల్లో పాల్గొనడంతో దీని వ్యాప్తి అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు వైద్యులు. రానున్నది పండుగ సీజన్ కావున అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే కేంద్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు కోవిడ్ హెచ్చరికలను జారీ

(మిగతా 2లో)

భారతీ సిమెంట్స్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

దిల్లీ: సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీలపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150 కోట్ల ఎఫ్‌డీ మొత్తాన్ని విడుదల చేయాలని ఈడీని ఆదేశిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీల స్థానంలో బ్యాంకు గ్యారంటీలు తీసుకొని ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఈడీ..

(మిగతా 2లో)

భారత రైల్వే మరో సరికొత్త యాప్ : ఇక అన్నీ సర్వీసులూ ఇందులోనే

భారత రైల్వేకి సంబంధించి అనేక యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. రైలు టికెట్ బుకింగ్‌కోసం ఓ యాప్, ఫిర్యాదులకు మరో యాప్, జనరల్ టికెట్లు తీసుకోవడానికి ఇంకో యాప్. ఇవి కాకుండా ట్రైన్ రన్నింగ్ స్టేటస్, పీఎన్‌ఆర్ స్టేటస్ తెలుసుకోవడానికీ రైల్వేతో పాటు ఇతర యాప్స్ కూడా అందు బాటులో ఉన్నాయి. ఇన్ని యాప్‌లతో మీ మైబైల్ నింపేసాకడమే కాకుండా అన్ని యాప్‌లను ఓపెన్ చేసి ఆయా సేవలు పొందడం కొంచెం కష్టమే. అందుకే ఈ సేవలన్నింటిని ఒకే వేదికపైకి తెచ్చేందుకు భారతీయ రైల్వే సిద్ధమవుతోంది. ఇందు కోసం ఓ సూపర్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. భారతీయ రైల్వే శాఖ 90 కోట్లు వెచ్చించి సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తేనుంది. రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ CRIS దీనిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిసింది. దీనివల్ల యూజర్లు పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకునే ఇబ్బంది ఉండదని, రైల్వేకు సంబంధించిన సర్వీసులన్నీ ఒకేచోట లభిస్తాయని రైల్వే వర్గాలు తెలిపాయి. యూజర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా యాప్‌ను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. ప్రస్తుతం రైల్వే టికెట్ బుకింగ్‌కు రైల్ కనెక్ట్ యాప్ ఒక్కటే ఉంది. దీనికి మిలియన్లకొద్దీ డౌన్‌లోడ్స్ ఉన్నాయి. ఇవి కాకుండా యూటీఎస్, రైల్ మదద్ యాప్స్ సైతం వేలాది

(మిగతా 2లో)

అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేస్తాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా కలక్టర్ అధ్వర్యంలో కలక్టర్ గారి సమావేశ మందిరంలో "డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీ ఆఫ్ నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ మీటింగ్‌నకు వివిధ ప్రభుత్వ శాఖల అనగా పోలీస్, సెబ్, ఆర్.టి.సి, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్వీ, మత్స్య శాఖ, మరికొన్ని శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల సమన్వయంతో డబ్బు, మద్యం, ఉచిత కానుకలు మరియు మాదక ద్రవ్యాల కట్టడికి ఎన్ఫోర్స్మెంట్ చేయాలని తెలిపారు. ఎస్ పి ఓ ఆర్ డి కమిటీ అధ్వర్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాల నివారణకు పోలీసు శాఖతో కలిసి కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర శాఖల సమన్వయంతో పని చేసి మాదకద్రవ్యాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మరింత సమర్ధవంతంగా పనిచేసి గంజాయి రవాణాని అరికట్టే విధంగా వివిధ శాఖలతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నాం అన్నారు.

జిల్లా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, స్కూల్స్, కాలేజిలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాలు మరియు శారీరకంగా, మానసికంగా జరిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం, నమస్క్ భారత్ కార్యక్రమాలు ద్వారా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

గంజాయి రవాణాను అరికట్టడంలో భాగంగా అనకాపల్లి జిల్లా పరిధిలో ప్రధానమైన రవాణా మార్గాలు గుర్తించి నాలుగు శాశ్వత చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు జరిగే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని సీసీటీవీ కెమెరాల ద్వారా జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేస్తూ నిరంతరం నిఘా కొనసాగించడం జరుగుతుందని ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. అంతేకాకుండా గంజాయి రవాణా మార్గాలు గుర్తించి అక్కడ 11 టైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, తరచూ గంజాయి రవాణా నేరాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యల్లో భాగంగా 27 మందిని గుర్తించి, వారిలో ఏడుగురిపై పి.డి.యాక్ట్ నమోదు చేయటం జరిగింది అన్నారు. ఈ నేరాలకు పాల్పడుతున్న నిందితుల యొక్క 63 గ్రామాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, 241 మందిపై హిస్టరీ షీటలను తెరవడం జరిగిందన్నారు. గంజాయి పై నిరంతరం పటిష్టమైన నిఘా కొనసాగించడంతో పాటు టోల్ ఫ్రీ నెంబర్: 14500 కాల్ చేయడం ద్వారా మాదక ద్రవ్యాల సమాచారం తెలియజేయాలని బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 138 కాలేజీల వద్ద, 17 జంక్షన్ వద్ద పెద్ద హెర్రాల్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సైతం గంజాయి వలన జరిగే నష్టాలు వివరిస్తూ పోస్టర్స్‌ను అతికించడం, ప్రధాన మార్గాల్లో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. 16 మండలాల్లో, 63 గ్రామాల్లో మండల, గ్రామ స్థాయిలో స్థానిక

(మిగతా 2లో)

నాటు సారా పట్టివేత

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పిల్లవాని పాలెం గ్రామంలో నాటు సారా క్రయ విక్రయలు జరుగుతున్నట్లు ఖచ్చితమైన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించగా పిల్లవాని పాలెం గ్రామంకి చెందిన బుద్ధిరెడ్డి శివ అనే వ్యక్తి నుండి 20 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకున్నామని నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు రావికమతం ఎస్ ఐ ఉమా మహేశ్వర రావు తెలిపారు. నాటు సారా తయారు చేసిన అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఉమా మహేశ్వర రావు తెలిపారు.



అంబేద్కర్ భావజాలంపై చైతన్యం కల్పిస్తూ "జనభాగీధారి"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియపరుస్తూ ఆయన భావజాలంపై, ఆదర్శాలపై ప్రజల్లో స్ఫూర్తి నింపుతూ 'జనభాగీధారి' పేరిట ప్రజా చైతన్య కార్యక్రమాలను ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ నెల 19వ తేదీన అమరావతిలోని స్వరాజ్ మైదానంలో స్మృతివనం ప్రారంభోత్సవం సందర్భంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించనున్న నేపథ్యంలో జిల్లాలో చేపట్టబోయే కార్యక్రమాలపై ఆయన శుక్రవారం వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

(మిగతా 2లో)

DCCB KAKINADA
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్,.
నాగమల్లితోట, కాకినాడ - 533 003

స్థిరాస్తి బహిరంగ వేలము ప్రకటన

ది.08.10.2023 వ తేదిన సాక్షి, ఈనాడు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో ప్రకటన ద్వారా మండపేటలో గల జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, కాకినాడ యొక్క షెడ్యూల్ రాజాల స్థిరాస్తిని ది.24.10.2023 వ తేదిన ఉదయం. 10.00 గంటలకు బహిరంగ వేలంపేయుటకు ప్రకటన ఇచ్చుట జరిగినది.

సదరు ది.24.10.2023 వ తేదిన జరిగిన బహిరంగ వేలంలో సదరు వేలంను కొన్ని కారణాలవలన రద్దు చేయుట జరిగినది. ప్రస్తుతం ది.22.01.2024 వ తేదిన మరల సదరు మండపేటలో గల స్థలంను బహిరంగ వేలం వేయుటకు నిశ్చయించుట జరిగినది.

షరతులు :
1. ది.08.10.2023 వ తేదిన దినపత్రికలలో ఇచ్చిన ప్రకటన ప్రకారం సదరు షరతులు అన్నియును వర్తించును.
2. సదరు షరతులతో పాటు అదనపు షరతులు కుడా సూచనరంగా విధించుట జరిగినది.
3. బ్యాంకునకు సదరు విషయమై సర్వహక్కులు గలవు. సదరు పాత షరతులు మరియు సూచన షరతులు అప్లికేషను కూడా బ్యాంకు website. www.kakinadadccb.in నందు ఉంచుట జరిగినది.

కావున ఆసక్తిగల పాటుదారులు బ్యాంకు యొక్క మండపేటలో స్థిరాస్తికు సంబంధించి బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగాను, వేలంలో పాల్గొను వారు సదరు ది.22.01.2024 వ తేదిన సదరు వేలంలో పాల్గొనుటకు బ్యాంకు వెబ్‌సైటు నందు గల అప్లికేషను పూర్తి చేసి సదరు అప్లికేషనుతో పాటు వేలంలో పాల్గొనుటకు ధరావతు మొత్తం రూ.10.00 లక్షలు డిమాండు డ్రాఫ్టును కూడా తీసుకొని వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

సం// అధీకృత అధికారి
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు
కాకినాడ

ఆంజనేయ వాహనేము పై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆంజనేయ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది.దీనిలో భాగంగా ఉదయం కొండపైన గల మూల విరాట్ కు, కొండ దిగున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి మరియు ఉపాలయాలలోను ఆలయ అర్చక బృందం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలోనూ అధిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు.అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై లోని ఏత్త కలంగల్ ఎదిరి పొంగి మీదలిప్ప 21వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు.అనంతరం తీర్థ గోష్ఠి ప్రసాద వినియోగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

కొ గుంట గ్రామ పంచాయతీ ని సచివాలయం గా మార్పు చేయాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కవగుంట గ్రామ పంచాయితీని గ్రామ సచివాలయంగా మార్పు చేయాలని సర్పంచ్ దానరి నూర్యకుమారి వరహాలు ,సచివాలయ కన్వీనర్ దానరి వరహాలు డిమాండ్ చేస్తున్నారు . ఈ సందర్భంగా సర్పంచ్ నూర్య కుమారి వరహాలు మాట్లాడుతూ మా కొగుంట గ్రామపంచాయితీ, కొమర , కేబీపీ అగ్రహారం 3 పంచాయితీలను కలిపి ఒక సచివాలయంగా ఇటీవల ఏర్పాటు చేశారన్నారు. అయితే పూర్వం నుంచి కవగుంట పంచాయతీ ఇటు చోడవరం నియోజకవర్గానికి ,రావికమతం మండలానికి చివర గ్రామపంచాయతీ గా ఉందన్నారు. మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం, ఇటు చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం సరిహద్దులో ఉన్నామన్నారు. అయితే గతంలో కొమర, కేబీపీ అగ్రహారం, ఎర్రబంద, కలిపి ఒక గ్రామపంచాయతీగా ఉండేదని దాన్ని ఇప్పుడు రెండు పంచాయతీలుగా విడగొట్టి వాటిలో కవగుంట పంచాయతీని ఆడ్ చేసి కొమర సచివాలయమ్ హెచ్చార్జర్ చేశారన్నారు ప్రతి చిన్న విషయానికి కొమిరా వెళ్లాలి అంటే నడుచుకొని వెళ్లి రావలసిన పరిస్థితి ఉందన్నారు. హెల్త్ క్లినిక్ కెబిపి అగ్రహారంలో నిర్మించగా సచివాలయం, ఆర్ బి కే కొమిరా గ్రామంలో నిర్మించారన్నారు. దీనివలన ఈ రెండు గ్రామాలకు ప్రజలు రక రకాల పనులు కు తిరగడం చాలా కష్టతరంగా మారిందన్నారు .కాబట్టి ఈ మూడు పంచాయతీలలో కవగుంట గ్రామపంచాయతీ పెద్ద గ్రామపంచాయతీ కాగా సుమారు 2000 మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ కి సంబంధించిన ప్రజలు జీవిస్తున్నారు. ఇటు మండలానికి నియోజకవర్గానికి చివర గ్రామం చివర గ్రామపంచాయతీ కావడం వలన ఈ పంచాయతీలో ఉన్న కవగుంట శివారు బుడ్డిబంద గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే సకాలంలో ప్రజలకు సమాచారం అందక కొన్ని పథకాలు సైతం కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే సమాచారం అందినప్పటికీ అంత దూరం నడిచి వెళ్ళటానికి వీలులేని వారు పథకాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి పంచాయతీను ఒక సచివాలయంగా మార్చి అసచివాలయానికి సుమారు 13 శాఖలకు సంబంధించిన అధికారులను నియమించి తద్వారా మంచి పరిపాలన సేవలు అందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ మా పంచాయతీ ఆ దిశగా నేర్చుకోకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది సైతం కనీసం మా గ్రామ సేవలోపైన కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేదన్నారు దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వడం లేదు అన్న చందాగా అధికారులు తీరు మారడంతో మా గ్రామానికి సచివాలయమ్ ఇప్పటికైనా సరే స కొమ్మరి సచివాలయమ్ నుంచి మమ్మల్ని విముక్తి చేసి ప్రత్యేక సచివాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ జనాభా ఎక్కువ ఓట్లు కలిగిన తమ పంచాయతీని సచివాలయంగా గుర్తించి ప్రభుత్వానికి తగు ప్రతిపాదనలు పంపాలని కోరుకోరారు.

పంచాంగం

శనివారం 06-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. దశమి రా. 08.48
నక్షత్రం : స్వాతి సా. 06.22
వర్జ్యం : రా. 12.15 ల 01.54

ఇంటి ఇంటికి అయోధ్య రామ జన్మ అక్షింతలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): పరమ పవిత్ర అయోధ్య రామజన్మ భూమి ఆలయ ప్రాంగణం వద్ద గల బాల రాముని స్పర్శిత అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఈరోజు మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వివిధ మహిళా బృందాల ద్వారా నిర్వహించడం జరిగింది...

ఈ పరమ పవిత్ర అక్షింతలతో పాటు అయోధ్య రామాలయం చిత్రపటం, ఆహ్వాన పత్రిక ,అందించారు.అంతేకాక ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవ శుభ సందర్భం పురస్కరించుకొని ప్రతి ఇంటి వద్ద ఆరోజు సాయంత్రం ఐదు దీపాలు వెలిగించాలని సంబంధిత నిర్వాహకులు తెలియజేశారు.

మండల ఉపాధ్యక్షులుగా ఎంపికైన బి ఎస్ ఎన్ రాజు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం తాళ్లవలస గ్రామం లో ఉన్నటువంటి సింగపూర్ బుజ్జి రాజు వై కా పా పార్టీ ఉప సర్పంచ్ గా గెలుపొందారు. ఈయనకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులైన ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆశీస్సులతో భీమిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది . ఈ సందర్భంగా సింగపూర్ బుజ్జిరాజు కు పార్టీ నాయకులు గ్రామస్తులు ఆనందంతో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ సందర్భంలో భీమిలి మండలం యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

నాక్ గ్రేడ్ తో పాటుగా స్వతంత్ర ప్రతిపత్తిని కూడా సాధించాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): కాలానుగుణమైన మార్పులకు అనుగుణంగా కొత్త కొత్త కోర్సులను ప్రవేశపెడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విద్యార్థులకు బోధిస్తే ఉన్నతమైన ఫలితాలను సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. శుక్రవారం నాడు యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలకు సంబంధించిన ప్రభుత్వ,ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఐక్యూఎసి అధికారులతో జోన్ 1 కళాశాలల పనితీరు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలా భాస్కర్ మాట్లాడుతూ యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక వసతుల కల్పనలో దాతల ద్వారా నిధులను సమకూర్చుకొని కాలానుగుణమైన మార్పులను సంపాదించి ప్రతిష్టాకరమైన నాక్(ఎ)ఎ గ్రేడును సాధించడమే కాకుండా స్వతంత్ర ప్రతిపత్తి కూడా సాధించి అదర్శంగా నిలిచిందన్నారు.కళాశాలల ప్రిన్సిపాల్స్ ఐక్యూఎసి కోఆర్డినేటర్స్ కూడా వీటిని పరిశీలించి వారి వారి కళాశాలల్లో తదనుగుణమైన మార్పులను చేసుకోవాలన్నారు. అనంతరం యలమంచిలి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చంద్రశేఖర్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏజీవో తులసి మస్తానమ్మ,జీసీ వన్ ఆర్డికి ఎస్.శోభారాణి, కళశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మండల ఉపాధ్యక్షులుగా ఎంపికైన చెల్లూరి నగేష్ బాబు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం దాకమర్రి గ్రామం లో ఉన్నటువంటి చెల్లూరి నగేష్ వైకాపా పార్టీలో ఎంపిటిసీగా గెలుపొందారు. ఈయనకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులైన ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రోత్సాహంతో, మండల ప్రజా ప్రెసిడెంట్ వాసు రాజు ఆశీస్సులతో భీమిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది . ఈ సందర్భంగా నగేష్ బాబుకు పార్టీ నాయకులు గ్రామస్తులు ఆనందంతో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ సందర్భంలో భీమిలి మండలం యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

పథకాలు అందని వారికి జగన్ శుభవార్త

విపరించారు.

అర్హత ఉంటే మరో ఛాన్స్: ఏ కారణం చేతనైనా పొరపాటున ఒక పథకం అందకపోతే...వాళ్లకు మళ్లీ గుర్తు పెట్టుకొని ఒక నెలలోపు సమయం ఇచ్చి వాళ్ల చేత దరఖాస్తు చేయించి, ఆ దరఖాస్తును వెరిఫై చేయిస్తూ మళ్లీ ఆ లబ్ధిదారుడికి మేలు చేయడం తమ లక్ష్యమని స్పష్టం చేసారు. ప్రతి ఏటా జూన్, జులై, డిసెంబర్, జనవరిలో మరోసారి రెండుసార్లు పథకాలు అందని వారికి అవకాశం కల్పిస్తూ మరోఛాన్స్ ఇస్తూ మంచి చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశమని చెప్పుకొచ్చారు.

2021 డిసెంబర్‌లో ఈ కార్యక్రమం మొదలుపెట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నామన్నారు. ఇది ఐదోసారిగా చెప్పారు. వివిధ పథకాలకు సంబంధించి 68 వేల మందికి రూ.98 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసారు. అమ్మఒడి ద్వారా 40,616 మందికి మిస్ అయిందనేని...వారికి డబ్బులు ఇస్తున్నామని వివరించారు.

ఖాతాల్లో నిధుల జమ: ఈబీసీ నేస్తం ద్వారా 4180 మందికి, వైయస్ఆర్ వాహనమిత్ర ద్వారా 3030 మందికి ఈ రోజు నిధులు జమ చేసారు. మత్స్యకారభరోసా ద్వారా మరో 2 వేల మందికి, కళ్యాణమస్తు ద్వారా ఇప్పుడు 1912 మందికి నిధులు విడుదల చేసారు. వైయస్ఆర్ కాపునేస్తం ద్వారా 1884 మందికి, నేతన్న నేస్తం ద్వారా ఇప్పుడు 352 మందికి కొత్తగా 1,17,101 మందికి పింఛన్లు మంజూరు చేశారు.

కొత్తగా బియ్యం కార్డులు 1,01,300 మందికి ఇస్తున్నామన్నారు. 6,314 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 34,623 మందికి కొత్తగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా వివక్ష, లంచం అనే పదానికి తావు లేకుండా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

వీడు మామూలోడు కాదు.. పోలీసుల కళ్ళు కప్పి పారిపోయాడు

పడ్డాడు. జాదానికి బాసిస్తే అప్పులపాలై ఆస్తులన్నీ పోగొట్టుకున్నాడు. ఆ తర్వాత నేరాల బాట పట్టాడు.

డిసెంబర్ 7వ తేదీన.. పరవాడ పోలీస్ స్టేషన్ లిమిట్స్ మంత్రి పాలెం లో ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పరవాడ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫింగర్ ప్రింట్స్ సేకరించి పాత నేరస్తుల డేటాతో సరిపోల్చి.. పరవాడలో చోరీ కేసులో నిందితుడు పిల్ల నూకరాజు గా అనుమానించారు. గాలిస్తూ ఉండగా ఈనెల 4న లంకెలపాలెం జంక్షన్ లో నూకరాజును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. విచారించేసరికి.. మంత్రి పదంలో చోరీ చేసిన తానేనని ఒప్పుకున్నాడు. దీంతో అతని అరెస్టు చేశారు పోలీసులు.

పారిపోయి..నేరాలు చేసి..

పిల్ల నూకరాజు.. గతంలో పలుమార్లు జైలుకెళ్లాడు. అక్టోబర్లో ఎస్ రాయవరం పోలీసులు నూకరాజును అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అక్టోబర్ 27న సెంట్రల్ జైలు నుంచి కోర్టుకు తరలిస్తుండగా ఎలమంచిలి లో ఒకసారి పోలీసుల కళ్ళు కప్పి పారిపోయాడు. ఆపీసులో నవంబర్ 7న అరెస్టు చేసిన పోలీసులు మళ్లీ కోర్టు ఆదేశాలతో జైలుకు తరలించారు. నవంబర్ 21న.. విజయనగరం టూ టౌన్ పోలీసులు వాయిదా కోసం నూకరాజును జైలు నుంచి తరలిస్తుండగా విజయనగరం పోలీసుల కళ్ళు కప్పి పారిపోయాడు. నవంబర్ 21 విజయనగరం నుంచిపారిపోయిన నూకరాజు.. నేరాలు చేస్తూనే ఉన్నాడు. అనకాపల్లి రావికమతం పరిధిలో మూడు, దేవరపల్లి లిమిట్స్ లో రెండు, సబ్బవరం లిమిట్స్ లో ఒకటి, చీడికాదలో కూడా చోరీలు చేశాడు. బుచ్చయ్యపేట పరవాడ పోలీస్‌స్టేషన్లల లిమిట్స్ లోను నేరాలు చేశాడు. పది కేసుల్లో 28 తులాలకు పైగా బంగారం, 39 తులాల వెండి, 1.48 లక్షల నగదు అపహరించాడు. వీటిలో 22తులాల బంగారం, 2500 నగదు పోలీసులు సీజ్ చేశారు. మరికొంత బంగారం హైదరాబాదులోనే ప్రైవేట్ బ్యాంకులో తనకా పెట్టినట్టు గుర్తించారు.

ఎట్టకేలకు పరవాడ పోలీసులకు నూకరాజు చిక్కడంతో ఊపిరి పీల్చుకున్నారు. సొత్తును రికవరీ చేసి నిందుతుడిని మరోసారి కటకటాల వెనక్కు నెట్టారు. ఇప్పటికైనా బుద్ధి మారి ఉంటాడా లేక.. మళ్లీ తప్పించుకొని నేరాలు చేసి మరిన్ని కేసుల్లో నిందితుడుగా ఉంటాడా అన్నది పోలీసు వర్గాల్లోనే మెదులుతున్న ప్రశ్న.

దేశంలో రోజు రోజుకు విజృంభిస్తున్న కరోనా.. కేంద్రం కీలక విషయాలు వెల్లడి

చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కోవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నాయి. అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఆక్సిజన్ బెడ్ల కొరత లేకుండా చూసుకోవాలని సూచిస్తోంది. కరోనా టెస్టుల సంఖ్యలను పెంచాలని అన్ని జిల్లా ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేశారు అధికారులు. సామాజిక దూరంతోపాటు, ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని చెబుతున్నారు. కొన్ని ప్రభుత్వం ఆసుపత్రుల్లో మాస్కులు ధరిస్తేనే లోపలికి అనుమతి ఇస్తున్నారు.

భారతీ సిమెంట్స్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

సుప్రీంకోర్టులో నవాల్ చేసింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా నేతృత్వంలోని ధర్మాసనం ఉడీ వాదనలతో ఏకీభవించింది. గతంలో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని హైకోర్టుకు.. సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.

అయితే, బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నాక కూడా ఎఫ్‌డీలను జప్తు చేశారని భారతీ సిమెంట్స్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తెచ్చారు. కనీసం ఎఫ్‌డీలపైన వచ్చిన వడ్డీనైనా విడుదల చేయాలంటూ భారతీ సిమెంట్స్ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను కూడా సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. ఎఫ్‌డీలు విడుదల చేయాలన్న హైకోర్టు తీర్పునే పునఃపరిశీలించాలని సూచించినప్పుడు.. జప్తు చేసిన దానికి వడ్డీ ఎలా వస్తుందని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ ముగించినట్లు వెల్లడించింది. అభ్యంతరాలు ఉంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

భారతీ రైల్వే మీరా సీలరాత్రీ యాప్..!

మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ సూపర్ యాప్ అందుబాటులోకి వస్తే.. ఇకపై ఆయా యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. అలాగే, ఐఆర్‌సీటీసీ అందించే విమాన టికెట్ బుకింగ్, ఫుడ్ డెలివరీ వంటి సేవలూ ఇందులోనే లభించనున్నాయి. దీనిని ఎప్పుడు అందుబాటులోకి తీసుకొస్తారనే వివరాలు తెలియరాలేదు.

అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేసే విధంగా పటిష్టమైన చర్యలు

అధికారులు, ప్రజా ప్రతినిధులతో యాంటీ డ్రగ్ కమిటీస్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో, మొబైల్ ప్రచార వాహనం ద్వారా గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం వలన జరిగే పరిణామాలు వివరిస్తూ పోస్టర్స్, పాంప్లెట్స్ చేయడం జరిగింది.

గంజాయి రవాణా కు పాల్పడే నిందితులు వారిలో మార్పు కల్పించే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలైన ప్రభుత్వ పథకాలు వివరించి, స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుంది తెలిపారు. సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, మాదక ద్రవ్యాలు సేవించడం వంటివి చేయకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసికున్నట్లు తెలిపారు.గంజాయి అక్రమ వ్యాపారం చేస్తున్న వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా ఇద్దరు నిందితులను గుర్తించి వారిపై చర్యలు ప్రారంభించడం జరిగింది.

గంజాయి రవాణా మరియు ఇతర మత్తు పదార్థాల సమాచారాన్ని ఇతర శాఖల ద్వారా తెలుసుకొని ఇతర జిల్లా, రాష్ట్రాలు మరియు ప్రభుత్వ శాఖ లతో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు మరియు చికిత్స చేసేందుకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో 15 బెడ్లలు సిద్ధంగా ఉన్నట్లు తెలియచేసారు.అనకాపల్లి జిల్లాలో 2023వ సంవత్సరం ఇప్పటివరకు 207 కేసులో 879 నిందితులను గుర్తించడం జరిగింది. వీరిలో 581 మందిని అరెస్టు జరిగింది. 8,280 కేజిల గంజాయి (సుమారు దీని విలువ రూ!!లు కోటీ 70 లక్షలు పైగ ఉంటుంది), 106 వాహనాలు, 364 మొబైల్ ఫోన్లు, 1,88,147/- నగదు స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కమిషనర్ జిఎస్ ఆర్.ఎస్.వి.ప్రసాద్ ఐ.ఆర్.ఎస్., జాయింట్ డైరక్టర్ సెట్ టి.విజయభాస్కర్, నర్సీపట్నం అదనపు ఎస్పీ అధికారి సింగ్ రాజా, కోస్ట్ గార్డు కమాండెంట్ గోవింద్ సరోన్, డి.ఆర్.ఓ దయానిధి, ఆర్డీవో నర్సీపట్నం హెచ్. వి. జయరాం, డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ హేమంత్, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, అనకాపల్లి నబ్ డివిజన్ డిఎస్పీ వి.సుబ్బారాజు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ కె.లక్ష్మణ మూర్తి, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రమణయ్య మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైనారు.

అంబేద్కర్ భావజాలంపై చైతన్యం కల్పిస్తూ "జనభాగీధార"

కార్యక్రమ షెడ్యూల్లు వివరిస్తూ నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. కమిటీ సభ్యులందరూ సమన్వయంతో వ్యవహరించి జనభాగీధారి పేరిట నిర్వహించే ప్రజా చైతన్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

తొలి రోజు 9వ తేదీ ఉదయం ఎల్.ఐ.సి. బిల్డింగ్ వద్ద ఉన్న అంబేద్కర్ జంక్షన్ నుంచి రామాటాకీస్ సమీపంలోని అంబేద్కర్ భవన్ వరకు భారీ సంఖ్యలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జిల్లా స్థాయి మారథాన్ నిర్వహించాలని జేసీ సూచించారు. 9, 10 తేదీల్లో అంబేద్కర్ భవన వద్ద, మరొక రెండు చోట్ల రక్తదాన శిబిరాలను నిర్వహించాలని, జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్, అంబేద్కర్ జీవిత విశేషాలపై డాక్యుమెంటరీలు, లఘు చిత్రాలను ప్రదర్శించాలని చెప్పారు. అలాగే 18వ తేదీన ఎల్.ఐ.సి. బిల్డింగ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని, మానవహారం ఏర్పాటు చేయాలని, వ్యాసరచన పోటీలకోసం విశేషాలు తెలుపుతూ ప్రతిజ్ఞ చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అంబేద్కర్ జంక్షన్లో కార్యక్రమాల అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి రామాటాకీస్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ జీవిత విశేషాలు, పరిశోధనలు తదితర అంశాలపై సెమినార్ ఉంటుందని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులను జేసీ ఆదేశించారు.

ఆయా కార్యక్రమాల్లో సామాన్య పౌరులను, విద్యార్థులను, స్వచ్ఛంద సేవకులను, వివిధ సంఘాల సభ్యులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, దానికి సంబంధించిన బాధ్యతలను విద్యాశాఖ, రెవెన్యూ శాఖ, జీవీఎంసీ విభాగాల అధికారులు పర్యవేక్షించాలని జేసీ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి చైతన్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

కార్యక్రమంలో జీవీఎంసీ ఏడీసీ వర్మ, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, డీఈవో ఎల్. చంద్రకళ, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 06-01-2024

దివ్యమైన జీవితం!

మనం జీవించాల్సింది 'దీర్ఘ' జీవితం కాదు 'దివ్య' మైన జీవితం !

చాలా మంది ఆరోగ్యం కోసం పొద్దున్నా సాయంత్రం నడవడం చేస్తుంటారు, కొంతమంది వ్యాయామ శాలకి వెళ్లి రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు, కొంతమంది ఆసనాలు అవీ వేస్తుంటారు, కొంత మంది అలాటివి ఏమీ చేయకుండా రకరకాల ఖరీదైన పళ్ళు, పళ్ళ రసాలు, ఇంకా ఏవేవో ఎవరి స్థాయికి తగ్గవి వాళ్ళు తిని తాగుతూ ఉంటారు.

ఇలా రకరకాలుగా ఆరోగ్యం కోసం ఏవేవో చేస్తుంటారు. ఇలా ఎవరు ఏమి చేసినా ఆరోగ్యంతో దీర్ఘమైన జీవితం గడుపుదామనే తప్ప వాళ్ళు కోరుకునే ఆ ఆరోగ్యం .. ఆ దీర్ఘమైన జీవితం ఎందుకోసమో వాళ్ళకే తెలియదు.

అటువంటి కార్యక్రమాలు అన్నీ కొంతమంది ఆరోగ్యం కోసం శ్రద్ధ తో చేస్తారు, కొంత మంది శారీరక ఆకర్షణ కోసం చేస్తారు, కొంత మంది సరదాకోసం చేస్తారు, కొంతమంది అలవాటుగా చేస్తారు, కొంతమంది అవతల వాళ్ళు చేస్తున్నారు కదాని వాళ్ళని చూసి చేస్తారు, కొంత మంది అడంబరం కోసం చేస్తారు .. కాని ఎవరు అలా రకరకాలు గా వ్యాయామాలు చేసి ఆరోగ్యవంతమైన శరీరం తో ఎక్కువ కాలం బ్రతకాలని అనుకుంటున్నారో వాళ్ళు అలా ఆరోగ్యంతో బ్రతికున్నంత కాలం ఏమి చేయాలని అనుకుంటున్నారో అన్నది చాలా ముఖ్యం.

ఆరోగ్యంతో ఎక్కువ కాలం బ్రతకాలి అనుకునేవాళ్లు ఆ దీర్ఘాయుషుని మంచి, మానవత్వంతో, నిరంతరం సత్కార్యాలు చేస్తూ తోటి మానవాళికిఖ్ఖ%. తనకు చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తూ నిస్వార్థంగా ఉంటూ సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆ ఆరోగ్యానికి ఆ జీవితానికి ఒక పరమార్థం సిద్ధిస్తుంది.

మనం ఆరోగ్యంగా ఎన్ని ఏళ్ళు బ్రతికాము అన్నది కాదు కావాల్సింది ఉన్నన్నాళ్ళు పదిమందికి అదర్శంగా బ్రతికామా లేదా అన్నది కావాలి.

లేక పోతే మనతో పాటు ఆకులు అలములు తింటూ దీర్ఘమైన జీవితం గడిపే జంతువులకి మనకి పెద్ద తేడా ఏమీ ఉండనట్టే లెక్క.

అందుకే మనం ఆరోగ్యం కాపాడుకునేది భోగవంతమైన దీర్ఘజీవితం గడపడం కోసం కాదు అదర్శవంతమైన ఒక దివ్యమైన జీవితం గడపడం కోసం !

ట్రెజరీ స్ట్రాంగ్ రూంలో కాలం చెల్లిన సామాగ్రిని తొలగించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా ఖజానా కార్యాలయం స్ట్రాంగ్ రూంలో కాలం చెల్లిన సామాగ్రిని త్వరితగతిన తొలగించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం తన ఛాంబర్లో ఖజానా, అకౌంట్స్, పోలీసు, వ్యాయశాఖ, పంచాయతీ రాజ్ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. గత 50 సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న సామాగ్రిని నిబంధనల మేరకు వీలైనంత త్వరగా తొలగించాలని అధికారులను జేసీ ఆదేశించారు. 1948 నుంచి ఉన్న, 3 సంవత్సరాల పైబడి ఉన్న సామాగ్రిని విత్ డ్రా చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది దానికనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యా శాఖ, ఇండస్ట్రీస్, గనుల, భూగర్భ శాఖ, ఎన్నికల విభాగం తదితర 30కి పైగా డిపార్ట్మెంట్లు తాలూకా సామాగ్రి ఖజానాలో ఉన్నట్లు జిల్లా ఖజానా అధికారి జేసీ దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులు ఖజానా అధికారులకు సహకరిస్తూ తొలగింపు ప్రక్రియను నిర్వహించాలని జేసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సమావేశంలో జిల్లా ఖజానా అధికారి వై. సుధాకర్ రావు, సహాయ ఖజానా అధికారి జి. నాగార్జున రావు, పోలీస్, పంచాయితీ రాజ్, న్యాయ శాఖ, ఎండోమెంట్, ఎన్నికల విభాగం, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరించే కియాస్క్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆదాయపు పన్ను శాఖ, విశాఖపట్నం డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (పబ్లిక్ రిలేషన్స్, పబ్లికేషన్ అండ్ పబ్లిసిటీ), సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం అధ్వర్యంలో "టాక్స్ పేయర్స్ హబ్"ని నిర్వహిస్తోంది. భారతదేశంలో, 6 జనవరి, 2024 నుండి జనవరి 8, 2024 వరకు. టాక్స్ పేయర్స్ హబ్ (ఇకపై TPH అని పిలుస్తారు) సమీపంలోని GVMC ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆరికే బీచ్ రోడ్, విశాఖపట్నంలో ఏర్పాటు చేయబడింది.

2. కార్యక్రమాన్ని 6 జనవరి, 2024 (శనివారం) సాయంత్రం 4.00 గంటలకు శ్రీమతి ప్రారంభించనున్నారు. అర్చన చౌదరి IRS, Pr.DGIT (Admn. & TPS), మిటాలి మధుస్మిత IRS, Pr.CCIT(AP&TS%), ఎం. భూపాల్ రెడ్డి, IRS, Pr.CCIT, ఒడిశా మరియు A.K. మహాపాత్ర, IRS, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్.

3. పన్ను చెల్లింపుదారుల సేవలకు, స్వచ్ఛందంగా: సమ్మతి కోసం డిపార్ట్‌మెంట్ చొరవలను ప్రదర్శించడానికి మరియు టైర్-2 మరియు టైర్-3 నగరాల్లో డిపార్ట్‌మెంట్ ఉనికిని బలోపేతం చేయడానికి, విశాఖపట్నంతో సహా దేశంలోని 07 నగరాల్లో CBDT టాక్స్ పేయర్స్ హబ్‌ను నిర్వహించింది. "పన్ను చెల్లింపుదారుల కేంద్రం" యొక్క లక్ష్యం ప్రతి పన్ను చెల్లింపుదారుడు జాతీయ నిర్మాత అనే థీమ్‌తో ప్రజలకు అవగాహన కల్పించడం మరియు చేరువ చేయడం. TPH యొక్క థీమ్ "ప్రతి పన్ను చెల్లింపుదారుడు నేషన్-బిల్డర్".

4. పన్ను చెల్లింపుదారుల హబ్ 03 రోజులపాటు ఏర్పాటు చేయబడుతుంది మరియు పన్ను చెల్లింపుదారుల/కాబోయే పన్ను చెల్లింపుదారులకు ఈ క్రింది సేవలను అందిస్తుంది:

ఇ ఇన్వర్మేషన్ కియోస్క్: వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు మరింత సంబంధితంగా మరియు ముఖ్యమైనదిగా ఉండే చట్టం మరియు ప్రక్రియలో తాజా పరిణామాల గురించి సమాచారాన్ని అందించడం.

ఫిర్యాదుల సులభతరం కోసం ఫిర్యాదు నమోదు కియోస్క్ ఏర్పాటు చేయబడింది.

భవిష్యత్ పన్ను చెల్లింపుదారులకు కియోస్క్ ఆకర్షణీయంగా ఉండేలా బోర్డు గేమ్‌లను కలిగి ఉన్న విద్యా కియోస్క్ మరియు పిల్లల కోసం కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రత్యేక పిల్లల కార్నర్ చేర్చబడుతుంది. ఇంగ్లీషు, హిందీ భాషల్లో కరపత్రాలు పంపిణీ చేస్తారు.

5. ఆదాయపు పన్ను, పన్ను చెల్లింపుదారుల సేవలు మరియు పన్ను సమ్మతికి సంబంధించిన అవగాహనను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమంలో భాగంగా నూకడ్ నాటకం (వీధి నాటకం), పిల్లల కోసం క్విజ్, మ్యూజిక్ షోలు, VR ఆటలు, పెయింటింగ్ పోటీలు మొదలైన వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

బీసీ బాలుర గురుకులానికి ఫ్యాన్ల వితరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని బీసీ సంక్షేమశాఖ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కాండ్రేగుల శ్రీరామ్ సాంత నిధులతో ఫ్యాన్లను వితరణగా అందజేశారు. గురుకులంలో ఫ్యాన్లు లేకపోవడంతో వేసవిలో ఉక్కపోత, ఇపుడు దోమల బెడదతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తెచ్చిన వెంటనే ఫ్యాన్లను సమకూర్చిన కాండ్రేగుల శ్రీరామ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గంగాధర్ ప్రత్యేకంగా అభినందించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదని, గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ చిత్తశుద్ధితో సాధనచేస్తే, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు వెళ్తారన్నారు. కార్యక్రమంలో మహేంద్ర పట్నాయక్, పీఈటీ మదన్‌మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన కిషోర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టిడిపి యువనేత ఆడారి కిషోర్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో నారా భువనేశ్వరి అధ్వర్యంలో జరుగుతున్న నిజం గెలవాలి కార్యక్రమం ఒక చారిత్రిక అవసరమని తెలుగుదేశం పార్టీ యువనేత, మిషన్ కర్షక దేవోభవ జాతీయ అధ్యక్షులు ఆడారి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని మృతిచెందిన కుటుంబాలను విశాఖలో పరామర్శిస్తున్న నారా భువనేశ్వరిని ఆయన ఎస్టిబిఎల్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఒక మంచి కార్యక్రమం విశాఖ జిల్లాలో చేపడుతున్నారని అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓట్లు దండుకోవడం అధికార పార్టీ అవసరమైతే, ప్రజలను ఆదుకోవడం, వారికి ధైర్యాన్ని ఇవ్వడం తెలుగుదేశం పార్టీది కావాలని, ప్రజలతో ఎల్లప్పుడూ ఉండేది టిడిపి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు అరెస్టు అయిన తరువాతన సేవ్ డెమోక్రసీ ఉద్యమం చేస్తున్న సమయంలో నారాభువనేశ్వరి ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఈ వయసులో కూడా ఆమె తమను నమ్ముకున్న కార్యకర్తల కోసం శ్రమకోర్చి తిరుగుతుండటం అభినందనీయమన్నారు. ఆమె స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తెలుగు ప్రజలంతా టిడిపితోనే ఉన్నారని, అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి కిషోర్ యువసేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి- పీతల గోవింద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో సచివాలయం 1086151 విశాఖపురం కాలనీలో గల ఏర్పాటు చేసిన అంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండవ విడత చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన పీతల గోవింద్ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్న వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , అలాగే ఆరోగ్యశ్రీ మొన్నటి వరకు 5లక్షలు ఉండేది , ఇప్పుడు 25 లక్షలు పెంచడం జరిగింది అలాగే ఉరోజు జగనన్న ఆరోగ్య సురక్షం ద్వారా మొత్తం503 టోకెన్స్ జారీ చేయడం జరిగింది కార్యక్రమంలో పీతల గోవింద్ డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ,22వ వార్డు అధ్యక్షులు ,సచివాలయం 1086151 కన్వీనర్ అప్పలనాయుడు, చంద్రకళ, దేగం,నిజాముద్దీన్, కుదాభాష, వార్డు మహిళ అధ్యక్షురాలు శశికళ, పాల్గొన్నారు.

నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో జిల్లాలో 11,522 మందికి రూ. 5.79 కోట్లు లబ్ధి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆగస్టు-డిసెంబర్ నెలలకు సంబంధించి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో 11,522 మందికి రూ. 5.79 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా॥ కృతికా శుక్లా తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లిలో ఆయన క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా॥ కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కుడా వైస్‌చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందించడం జరుగుతోందన్నారు. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి చేకూరకుండా ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు జూన్-జూలై, డిసెంబర్-జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నిర్వహిస్తుందన్నారు. పీటితో పాటు కాకినాడ జిల్లాకు సంబంధించి 4,440 మంది లబ్ధిదారులకు బియ్యం కార్డులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, బీసీ కార్పొరేషన్ ఈడీ బీ.శ్రీనివాస రావు, మత్స్య శాఖ జేడీ పీవీ. సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

శ్రీ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఆర్లే దంపతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆర్ల నాగేశ్వర రావు తన సతీమణి భారతితో కలసి సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి, సూర్యనారాయణ స్వాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కర్రి మహాలక్ష్మి నాయుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారిని దర్శనం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మహాలక్ష్మి నాయుడు చైర్మన్ నాగేశ్వరరావు దంపతులను సత్కరించారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలుగా ఎం.వి జి.ఆర్, జె.ఎన్.టి.యు

విజయనగరం: వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈ వి ఎం ల ను భద్రపరచడానికి స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం శుక్రవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. ఎం.వి.జి.ఆర్ కళాశాలలో 5 నియోజక వర్గాలకు , జె.ఎన్. టి.యు లో రెండు నియోజకవర్గాలకు సంబంధించి శాసన సభ, పార్లమెంట్ కు ఒకే చోట స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కు వీలుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాలను కలెక్టర్ కోరారు. రెండు చోట్ల రూములను తనిఖీ చేశారు. అసెంబ్లీకి ఒక స్ట్రాంగ్ రూమ్, పార్లమెంట్‌కు ఒక స్ట్రాంగ్ రూమ్, రెంటికీ కలిపి విశాలంగా ఉండే కౌంటింగ్ హాల్‌ను పరిశీలించారు. అన్ని రూములలో లైట్లు, గాలి, వెలుతురు ఉండేలా చూడాలని, టాయిలెట్స్ నీటి సరఫరా ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వీలున్నంత వరకు వేరేగా ఉండేలా చూడాలన్నారు. ఇంకోసారి పరిశీలించిన తర్వాత ఫైనలైజ్ చేస్తామని, తర్వాత అవసరాలకు తగ్గట్టుగా ఏర్పాటు చేయవలసి ఉంటుందని యాజమాన్యాలతో చెప్పారు. ఎంవిజిఆర్‌లో డైరెక్టర్ సీతారామ రాజు, మోహన్, జెఎన్‌టియులో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్యలు ఎన్నికల కోసం అవసరమగు గదులను రూట్ మ్యాపులను కలెక్టర్‌కు చూపించారు.

కలెక్టర్ వెంట జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, ఆర్.డి.ఓ సూర్య కళ, తహశీల్దార్లు పాల్గొన్నారు.

మద్దిలపాలెం విశాఖపురం కాలనీలో అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి పంచుతన్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 25 రోజులుగా అంగన్వాడి వర్కర్లు చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక నెహ్రూ జంక్షన్ వద్ద ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలు **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

ప్రమాదంలోకి నెట్టే రూం హీటర్

ఉత్తర భారతదేశంలోని చాలా నగరాల్లో చలిగాలులు మొదలయ్యాయి. ఈ విపరీతమైన చలి నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఉన్ని స్వెటర్లు, జాకెట్లు ధరించడమే కాకుండా చాలా మంది రూం హీటర్లను కూడా వాడడం మొదలుపెట్టారు. గది హీటర్ గదిని వెచ్చగా ఉంచుతుంది, ఇది చలిలో గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది. కాని హీటర్ ముందు కూర్చోవడం వల్ల ఆరోగ్యానికి చాలా హాని కలుగుతుంది.

చలిని నివారించడానికి, చాలా మంది ప్రజలు కిటికీలు మరియు తలుపులు మూసివేసి గది హీటర్‌ను వాడుతారు. అటువంటి పరిస్థితిలో, బయట నుండి గాలి రాదు మరియు ఇండోర్ గాలిలో ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది.

చాలా సార్లు ప్రజలు రాత్రిపూట రూమ్ హీటర్‌తో నిద్రపోతారు. ఇలా చేయడం ఆరోగ్యం మరియు భద్రత పరంగా చాలా ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

శీతాకాలో రూం హీటర్ వాడే ముందు, ఈ విషయాలు తెలుసుకోండి:

తలనొప్పి: హీటర్ కారణంగా, ప్రజలు నిద్రలేమి, వికారం, తలనొప్పి మొదలైన సమస్యలను ఎదుర్కొంటారు.

కంటి చికాకు లేదా పొడి: గది హీటర్‌ని ఉపయోగించడం వల్ల మీ గదిలోని గాలి పొడిగా ఉంటుంది. శీతాకాలంలో గాలిలో తక్కువ తేమ ఉంటుంది, గది హీటర్లను ఉపయోగించడం వల్ల అది మరింత పొడిగా ఉంటుంది. దీని కారణంగా, మీ కళ్ళు కూడా పొడిగా ఉంటాయి. దీని కారణంగా కళ్ళ చికాకు, దురద మరియు ఎరుపు వంటి సమస్యలు ఉండవచ్చు. కళ్ళు పొడిబారడాన్ని తొలగించడానికి, కొన్నిసార్లు కళ్ళలో కన్నీళ్లు కనిపించడం ప్రారంభిస్తాయి, ఇది చాలా చికాకు కలిగిస్తుంది.

ధూమపానం చేసేవారికి హానికరం: హీటర్లు కార్బన్ మోనాక్సైడ్ వాయువును ఉత్పత్తి చేస్తాయి, ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. ధూమపానం చేసేవారికి మరియు గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ వాయువు ప్రాణాంతకం. ఈ వాయువు పిల్లలు మరియు వృద్ధులకు కూడా చాలా హానికరంగా పరిగణించబడుతుంది.

కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలను పెంచడం: గది హీటర్ ఉపయోగించడం వల్ల చాలా సార్లు కార్బన్ మోనాక్సైడ్ వాయువు విడుదల అవుతుంది. ఇది ఒక విష వాయువు, ఇది మిమ్మల్ని చంపగలదు కూడా. వాస్తవానికి, ఈ వాయువు వాసన లేదా రంగును కలిగి ఉండదు, దాని కారణంగా దీనిని గుర్తించలేము, కానీ ఇది మైకము, తలనొప్పి మొదలైన సమస్యలను కలిగిస్తుంది. ఈ లక్షణాల సహాయంతో దీనిని గుర్తించవచ్చు. దీని కారణంగా, ఉక్కిరిబిక్కిరి అయ్యి చనిపోయే ప్రమాదం ఉంది.

ఊపిరితిత్తులకు నష్టం కలిగిస్తుంది: చాలా కాలం పాటు హీటర్‌ను ఉపయోగించడం ద్వారా అనేక అంతర్గత అవయవాలు కూడా ప్రభావితమవుతాయి. దీని ప్రభావం శ్వాసకోశ రోగులపై ఎక్కువగా ఉంటుంది. వాస్తవానికి, తేమ లేకపోవడం వల్ల, ఊపిరితిత్తులలో శ్లేష్మం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది, ఇది ఆరోగ్యానికి ప్రాణాంతకం. ఇది కాకుండా, ప్రజలు పొడి దగ్గు మరియు నిరంతర తుమ్ముల సమస్యను కూడా కలిగి ఉండవచ్చు.

మెదడు రక్తస్రావం ప్రమాదం: ఈ కార్బన్ మోనాక్సైడ్ వాయువు మీ శరీరంలో రక్త సరఫరాను నిలిపివేస్తుంది, దీని కారణంగా రక్తం వ్యక్తి మెదడుకు చేరదు, దీని కారణంగా మెదడు రక్తస్రావం కారణంగా వ్యక్తి మరణిస్తాడు.

ఎముకల బలానికీ, బరువు తగ్గడానికీ ఎండిన పళ్ళు

ప్రూనే అంటే ఎండిన ప్లమ్ పండ్లు. ఇవి తినడానికి తియ్యగా, రుచిగా ఉంటాయి. ప్రూన్స్‌లో ఫైబర్, విటమిన్ k, విటమిన్ A, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ప్రూనేలోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది, పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి తోడ్పడుతుంది, బరువు కంట్రోల్‌లో ఉంటుంది, ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ప్రూనే తరచు మన డైట్‌లో తరచు చేర్చుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో చూద్దాం.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది

ప్రూనేలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకం సమస్యను నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది. ఫైబర్ ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది, ఇది గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి

ప్రూనేలో కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి తోడ్పడతాయి. అంతేకాదు, ప్రూనేలో ఎముకల నిర్మాణం, మరమ్మత్తుకు అవసరమైన విటమిన్ k సమృద్ధిగా ఉంటుంది. మీ ఎముకలను బలంగా ఉంచుకోవడానికి మీ ఆహారంలో ప్రూనే చేర్చుకోండి.

గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి

ప్రూనేలో ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తోడ్పడతాయి. అంతేకాదు, ఇవి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలోని ఫినోలిక్ సమ్మేళనాల్లో ఉన్న యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గుండె సమస్యలు ముప్పును తగ్గిస్తాయి.

బరువు తగ్గుతారు

ప్రూనేలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నియంత్రిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి

ప్రూనేలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. షుగర్ పేషెంట్స్, ప్రీ డయాబెటిక్ స్టేజ్‌లో ఉన్న వ్యక్తులు ప్రూనే తీసుకుంటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.

కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి

ప్రూనేలో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఏ లా మారుతుంది. విటమిన్ ఏ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఏ మీ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రూనేలోని యాంటీఆక్సిడెంట్లు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కళ్లను రక్షించడానికి సహాయపడతాయి. వయస్సు సంబంధిత మచ్చల క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది

ప్రూనేలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి అవసరం. ఇవి కొల్లాజెన్, ఎలాస్టిన్ విచ్ఛిన్నతను నిరోధించడానికి సహాయపడతాయి. ఆరోగ్యకరమైన ఛాయను మెరుగు పరుస్తాయి, వృద్ధాప్య ప్రక్రియను మందగిస్తాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది

ప్రూనేలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బూస్ట్ చేస్తుంది. అంతేకాదు, జింక్ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. వ్యాధిని నివారించడానికి, ఇన్ఫెక్షన్ నుంచి పోరాడటానికి బలమైన రోగనిరోధక వ్యవస్థ చాలా ముఖ్యం.

షుగర్‌ని కంట్రోల్‌లో ఉంచే రైస్ వెరైటీ

షుగర్ పేషెంట్స్ అన్నానికి ఎంత దూరం ఉంటే అంత మంచిది. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ లెవల్స్‌ను పెంచుతాయి. అందుకే షుగర్ పేషెంట్స్ అన్నం పిల్లినంత తక్కువగా తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. అయితే దేశి వరి వంగడానికి చెందిన జోహ రైస్ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ (IASST), డిపార్టమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన అటానమస్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనంలో ఇది తేలింది. భారతదేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్థానికంగా లభించే జోహ రైస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయని తేలింది. ఇన్ విట్రో లాబొరేటరీ విశ్లేషణ ద్వారా జోహ రైస్‌లో లినోలెయిక్ యాసిడ్ (ఒమేగా -6), లినోలెనిక్ (ఒమేగా -3) యాసిడ్స్ అనే రెండు అసంతృప్త ఫ్యాటీ యాసిడ్స్‌ను గుర్తించారు.

ఈ ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలో వివిధ ముఖ్యమైన పరిస్థితులను నిర్వహించడానికి ఉపయోగపడతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ డయాబెటిస్, గుండె సమస్యలు, క్యాన్సర్, అనేక జీవక్రియ సమస్యల నుంచి రక్షిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, డయాబెటిక్ ఎలుకలలో మధుమేహం రాకుండా నిరోధించడానికి జోహ రైస్ ఎఫెక్టివ్‌గా ఉంటుందని అధ్యయనంలో తేలింది. జోహ రైస్ చూడటానికి చిన్నగా, మంచి సువాసనతో, అద్భుతమైన రుచితో ఉంటాయి. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో జోహ రైస్ సాంప్రదాయకంగా వినియోగిస్తారు. అస్సాంకు చెందిన ప్రామాణికమైన రైస్ వంటకం ఇది.

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది : ఇతర బియ్యం రకాలతో పోలిస్తే జోహ రైస్‌లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తాయి. తద్వారా షుగర్ స్పైక్‌ని నివారిస్తుంది.

ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది

జోహ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కార్బోహైడ్రేట్ల శోషణను మందగించడంలో సహాయపడుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడుతుంది.

పోషకాల సమృద్ధిగా ఉంటాయి

జోహ బియ్యంలో విటమిన్లు, ఖనిజాలు వంటి అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెరగకుండా నిరోధించడానికి సహాయపడతాయి.

కార్బోహైడ్రేట్లు నెమ్మదిగా రిలీజ్ అవుతాయ్

జోహ రైస్‌లోని కార్బోహైడ్రేట్లు సంక్లిష్టంగా ఉంటాయి. గ్లూకోజ్‌ని నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

ఏది ఏమైనప్పటికీ, ఏ ఆహారమైనా మితంగా తీసుకోవడమే షుగర్ పేషెంట్స్‌కు మంచిదని నిపుణులు అంటున్నారు. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మినరల్స్, విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్స్ ఉండే సమతుల్య ఆహారాన్ని మీ డైట్‌లో చేర్చుకోండి.

బార్లీతో కంట్రోల్‌లో షుగర్ లెవల్స్, బరువు

షుగర్ రాగానే ఆ సమస్యని కంట్రోల్ చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అందులో భాగంగా బార్లీని కూడా వాడొచ్చు. చాలా రోజుల నుంచి బార్లీని ఆయుర్వేదంలో వాడుతున్నారు. ఇది అనేక సమస్యలకి దివ్యౌషధం. షుగరని కంట్రోల్ చేయడంలో బార్లీ హెల్ప్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల కిడ్నీ సమస్యలు, జీర్ణ సమస్యలు, కొలెస్ట్రాల్, గుండె సమస్యలు వంటివన్నీ కంట్రోల్‌లో ఉంటాయి. బార్లీ నీటిని తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చు.

ఫైబర్ కంటెంట్: బార్లీ నీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, షుగర్ ఉన్నవారికి చాలా మంచిది. దీనిని తీసుకోవడం వల్ల ఆహారంలోని గ్లూకోజ్‌ని నెమ్మదిగా గ్రహించేలా చేసి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. ఈ నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో వెంటనే చక్కెర స్థాయిలు పెరగవు. దీని వల్ల షుగర్ పేషెంట్స్‌కి చాలా మంచిది. బార్లీ నీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీని పెరుగుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరానికి శక్తిని అందించేందుకు కణాలు గ్లూకోజ్‌ని తగ్గిస్తాయి.

జీర్ణ వ్యవస్థ : బార్లీ నీరు తీసుకుంటే అజీర్ణం, మలబద్ధకం, ప్రేగు సంబంధిత సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. దీని వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. దీంతో పాటు ఈ న్యూట్రిషియస్ డ్రింక్ తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య రాదని. దీని వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

చెడు కొలెస్ట్రాల్ తగ్గడం : ఈ నీటిని తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయి కంట్రోల్ అవుతాయి. దీని వల్ల గుండె సమస్యలు తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ముఖ్యం. అదే విధంగా, ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, సెలీనియం పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించి డయాబెటిస్ కంట్రోల్ అవ్వడంలో హెల్ప్ అవుతుంది.

బరువు తగ్గడం : బార్లీ నీటిని తాగడం వల్ల బరువు తగ్గించాలనుకునేవారు కూడా ఈజీగా ఆ బెనిఫిట్‌ని పొందుతారు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల ఈ నీరు తాగిన వెంటనే కడుపు నిండుగా ఉన్నట్లుగా అనిపిస్తుంది. దీంతో ఎక్కువ ఆహారం తీసుకోరు. బరువు కంట్రోల్ అవుతుంది.

కిడ్నీల పనితీరు : కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ బార్లీ వాటర్ హెల్ప్ చేస్తుంది. మూత్ర విసర్జనని పెంచడం ద్వారా షుగర్ వల్ల వచ్చే కిడ్నీ సమస్యల్ని తగ్గిస్తుంది. దీంతో చాలా వరకూ కిడ్నీ సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.

ఎలా చేయాలి : ముందుగా ఓ కప్పు బార్లీని నీటితో బాగా కడగాలి. తర్వాత బార్లీలో 6 కప్పుల నీటిని వేసి మీడియం మంటపై ఉడికించాలి. మీకు ఇష్టమైతే కొద్ది దాల్చిన చెక్క, అల్లం ముక్క కూడా వేయండి. తర్వాత బార్లీ ఉడికిన తర్వాత గోరువెచ్చగా అయ్యాక అందులో నిమ్మరసం, తేనె కలిపి తాగడమే.

ఇమ్యూనిటీని పెంచే మసాలా టీ

టీ ఈ పేరు వింటేనే ఎక్కడ లేని హుషారూ వచ్చేస్తుంటుంది. ఉదయం పూట కబుర్లు చెప్పుకుంటూ వేడివేడిగా తాగుతుంటే స్వర్గం ఇంకెక్కడో లేదు అనిపిస్తుంది. ఇక శీతాకాలం చల్లటి వాతావరణంలో టీ కిక్ ఇంకా పెరుగుతుంది. చలి కారణంగా వచ్చే బద్ధకం మొత్తం ఎగిరి యాక్టివ్‌గా మారతాం. టీ మితంగా తాగితే ఆరోగ్యానికి మంచిదే. చలికాలంలో వేడి కప్పు చాయ్ తాగడం వల్ల అనేక ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలను ఎదుర్కోవడానికి సహాయ పడుతుంది. టీలో ఉండే ఎల్-థియానైన్ వంటి అమైనో యాసిడ్స్ శరీర శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. చలికాలంలో మీ చాయ్‌లో కొన్ని మసాలా దినుసులు యాడ్ చేసుకుని తయారు చేసుకుంటే అది ఇంకా హెల్థీగా మారుతుంది. ఈ టీ రోజూ తాగితే ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుందని నిపుణులు అంటున్నారు. ఇది ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటి అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తుంది.

మిరియాలు మీ టీలో నల్లమిరియాలు పొడి చేసి వేసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. నల్ల మిరియాల్లో పైపెరిన్ ఉంటుంది. ఇది శరీరం పోషకాలను గ్రహించుకోవడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఏ, సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. మిరియాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. మిరియాలు వేసిన టీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. నల్ల మిరియాలు శరీరానికి వేడిని అందించి శ్వాసకోశ వ్యవస్థకు మేలు చేస్తుంది. మిరియాల్లోని పైపెరైన్ శరీరంలోని హానికర ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించే యాంటీఆక్సిడెంట్‌గానూ ఇది పనిచేస్తుంది. పైపెరైన్‌లో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. దీర్ఘకాల ఇన్ఫ్లమేషన్ వల్ల కీళ్లవాతం వంటి రుగ్మతలు తలెత్తుతుంటాయి.

అల్లం అల్లం టీ అంటే చాలామంది ఇష్టంగా తాగుతుంటారు. అల్లం టీ ని మరింత హెల్థీగా మారుస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ఉండే ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులు తగ్గించడంలో చాలా బాగా ఉపయోగపడతాయి. ఇది శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అల్లంలో ఉండే.. జింజెరాల్ సమ్మేళనం రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వికారం, అజీర్తి, గ్యాస్ వంటివాటిలో ఇబ్బంది పడుతుంటే కాస్త అల్లం టీ తాగి చూడండి.

యాలకులు యాలకులు మీ టీకి మంచి టేస్ట్, సువాసన తీసుకొస్తాయి. యాలకుల్లో విటిలో విట మిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. అస్తమాలో కనిపించే పిల్లికూతలు, దగ్గు, ఛాతీ పట్టేసినట్లు ఉండటం వంటి ఎన్నో లక్షణాలను దూరం చేస్తుంది. ఇది దగ్గు, బ్రోన్కైటిస్‌లో కూడా అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. ఊపిరి తిత్తులకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, శ్వాస సంబంధిత సమస్యల బారిన పడకుండా కాపాడే శక్తి యాలకులకు ఉంది. యాలకులు జలుబు, ఫ్లూని తగ్గించడంలో సహాయపడతాయి.

లవంగాలు లవంగాల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. మీరు లవంగాలను రెగ్యులర్‌గా యాడ్ చేసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. లవంగాల్లో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, హైడ్రోక్లోరిక్ ఆసిడ్, మాంగనీస్, విటమిన్ ఏ, సి అలాగే అనేక ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ ఉంటుంది రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

దాల్చినచెక్క దాల్చిన చెక్కలో విటమిన్లతో పాటు జరన్, జింక్, క్యాల్షియం, క్రోమియం, మాంగనీస్, మెగ్నీషియం వంటి ఖనిజాలూ ఉంటాయి. దాల్చిన చెక్కలో బీటా కెరోటిన్, ఆల్ఫా కెరోటిన్, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ లెవల్స్‌ను పెంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు టీ చేసేప్పుడు.. దానిలో కొంచెం ముక్క దాల్చిన చెక్కవేసుకుని చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

చలికాలం ఎముకల బలానికి తినాల్సిన డ్రై ఫ్రూట్స్

శీతాకాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎలాంటి డ్రై ఫ్రూట్స్ తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

వాల్‌నట్స్: ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. కీళ్ల వాపును నివారిస్తుంది.

బాదం: క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటుంది కనుక ఎముక పుష్టికి మేలు చేస్తుంది.

ఖర్జూరం: మెగ్నీషియం, కాపర్ ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

జీడిపప్పు: వీటిలో క్యాల్షియం, జరన్ పుష్కలంగా వుండటం వల్ల ఎముకల సాంద్రతను పెంచుతుంది.

డ్రాగన్ ఫ్రూట్

పండ్లు తీసుకోవడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయని అంటున్నారు. ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.

డ్రాగన్ ఫ్రూట్ ఎక్కువగా అమెరికా, ఆస్ట్రేలియాలో పండిస్తారు. ప్రస్తుతం ఈ పండు మన దేశంలో కూడా పెరుగుతోంది. ఇది చూడటానికి పింక్ కలర్, డ్రాగన్ ఆకారంలో ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

మన రోజువారీ ఆహారంలో భాగంగా డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగకుండా డ్రాగన్ ఫ్రూట్ నివారిస్తుంది. వీటిలో ఉండే 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

మంత్రి పర్యోత్తం రూపాలా ఆధ్వర్యంలో ఉప్పాడ హార్బర్‌లో కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌లో సాగర్ పరిక్రమ పదో దశ నాలుగో రోజు కార్యక్రమాలు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక & పాడి పరిక్షమ శాఖ మంత్రి పర్యోత్తం రూపాలా, సహాయ మంత్రి డా.ఎల్ మురుగన్ అధ్వర్యంలో సాగాయి. ఈ కార్యక్రమంలో లబ్ధిదార్లతో రూపాలా సంభాషించారు. చేపల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మార్కెటింగ్, ఎగుమతులు వంటి సంస్థాగత ఏర్పాట్లు గురించి చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, పీఎంఎంఎస్‌వై పథకం కింద నాలుగు చక్రాల వాహనాలను లబ్ధిదార్లకు అందించారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న లబ్ధిదార్లు, తమ క్షేత్ర స్థాయి అనుభవాలు, విజయ గాథలను పంచుకున్నారు. కేంద్ర మంత్రి, సహాయ మంత్రి, ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ మంత్రి ఎస్ అప్పల రాజు, గ్రామ సర్పంచ్, పలువురు ప్రముఖులు మత్స్యకార్లు, మత్స్య ఆధారిత వర్గాల సమస్యలను అర్థం చేసుకున్నారు.

అక్కడి నుంచి ముందుకు సాగిన పర్యోత్తం రూపాలా, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్నారు. అక్కడ మత్స్యకార్లు, తీర ప్రాంత వర్గాలు, వాటాదార్లతో సంభాషించారు. పీఎంఎంఎస్‌వై, కేసీసీ వంటి మత్స్య రంగ సంబంధిత పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. వసీబాక్స్‌లతో కూడిన ద్విచక్ర వాహనాలు & నాలుగు చక్రాల వాహనాలు, బతికున్న చేపల రవాణా వాహనాలు, పీఎంఎంఎస్‌వై సంబంధిత ధృవపత్రాలు / ఇతర ప్రయోజనాలు, కిసాన్ క్రెడిట్ కార్డులను తీర ప్రాంత మత్స్యకార్లు, మత్స్య రైతులు, యువ మత్స్య పారిశ్రామిక వేత్తలు, మహిళా చేపల పెంపకందార్లకు పంపిణీ చేశారు.

మత్స్యకార్ల సమస్యలు, అవకాశాలపై కేంద్ర మంత్రి స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. మత్స్యకార వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పీఎంఎంఎస్‌వై కార్యకలాపాలు మత్స్య రంగంపై గణనీయమైన ప్రభావం చూపుతాయని కేంద్ర మంత్రి చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపల వేట, చేపల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా చేపల ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం ఈ పథకం లక్ష్యం అని అన్నారు. మత్స్యకార్లు, రైతులు కేసీసీని సద్వినియోగం చేసుకుని, తమ జీవితాలను మెరుగుపరుచుకునేలా పథకాలపై అవగాహన కల్పించాలని వాలంటీర్లకు సూచించారు. మౌలిక సదుపాయాలు, మత్స్యకారుల హక్కులకు సంబంధించిన సమస్యలను ఈ కార్యక్రమంలో లబ్ధిదార్లు ప్రస్తావించారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అత్యధిక సాయం అందిందని రూపాలా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సాగర్ పరిక్రమలో అన్ని మత్స్యకార ప్రాంతాలు, ప్రజలు ఉన్నారన్నారు. అన్నిచోట్ల మహిళా భాగస్వామ్యం చాలా ఎక్కువగా ఉందని చెప్పారు. మత్స్య సంపద, అక్వాకల్చర్ సహా అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించడానికి రిజర్వేషన్లు కల్పించినట్టు కేంద్ర మంత్రి వివరించారు.

సాగర్ పరిక్రమ యాత్రలో భాగంగా, కేసీసీ క్యాంపులు ఏర్పాటు, ఫిర్యాదుల పరిష్కారం కోసం ఒక బృందం, ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల్లో మౌలిక సదుపాయాల అధ్యయనానికి సాంకేతిక అధికారుల బృందం వంటి కీలక కార్యక్రమాలు చేపట్టామని సహాయ మంత్రి డా.ఎల్ మురుగన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ మంత్రి ఎస్ అప్పల రాజు, పార్లమెంట్ సభ్యురాలు వి గీత, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, సంయుక్త కార్యదర్శి నీతు కుమారి ప్రసాద్, ఇతర ప్రభుత్వ అధికార్లు కూడా ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నాలుగో రోజు కార్యక్రమాలు విజయవంతంగా సాగాయి. దాదాపు 8,400 మంది పాల్గొన్నారు. యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాల ఖాతాల్లోనూ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. సాగర్ పరిక్రమ ఇంకా ముందుకు సాగుతుంది, మత్స్యకార్లు & సంబంధిత వాటాదార్ల జీవితం, జీవన్ పాథిపై సానుకూల ప్రభావం చూపేలా విస్తృతమవుతుంది.

మత్స్య రంగం వర్ధమాన రంగంగా అభివృద్ధి చెందుతోంది. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక సాధికారత కల్పించి, తద్వారా సమానమైన & సమ్మిళిత వృద్ధిని తీసుకురాగల సామర్థ్యం ఈ రంగానికి ఉంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య రంగ సంబంధిత పథకాలు/కార్యక్రమాల గురించి వివరించడం, ఉత్తమ పద్ధతులను ప్రచారం చేయడం, బాధ్యతాయుతమైన మత్స్య సంపదను ప్రోత్సహించడం, మత్స్యకార్లు & సంబంధిత వాటాదార్లలో సంఘీభావాన్ని తీసుకురావడం సాగర్ పరిక్రమ ఉద్దేశాలు.

బిజెపి బలోపేతానికి ముమ్మర ప్రచారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచన మేరకు నియోజకవర్గంలో బూత్ కమిటీలు వేసే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ కన్వినర్ సొండి సంజివ మాస్టారు, బి జె పి నాయకులు ప్రచారం చేసారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలను ఏర్పాటు చేసారు. నియోజకవర్గం బిజెపి కన్వినర్ మాట్లాడుతూ శుక్రవారం సీతానగరం మండలంలో కొత్తూరు, పార్వతీపురం మండలంలో పెదబొండపల్లి, బందులుప్పి, వీరభద్రపురం మొదలు గ్రామాలలో పర్యటించి బూత్ కమిటీలు వేస్తూ, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, భారతీయ జనతా పార్టీని అభివృద్ధి పరచి, మహిళా సాధికారికతకు, పేదరిక నిర్మూలనకు, సత్ సాంప్రదాయాలకు, ముఖ్యంగా పార్వతీపురం నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషిని అందించవలసిందిగా సంజివ్ మాస్టారు ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఇస్తారకు భూపతి రావు పాల్గొన్నారు.

మీ పిల్లల్లో టాలెంట్ ఉందా? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యూజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది.

జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో ముసుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions.Zee5.com లో పోస్ట్ చేయాలి. లేదా dramajuniorsseason7@gmail.com $ 5, 9100054301 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలి.

మంత్రి కాకాణి కనుసన్నల్లో రూ.1000 కోట్ల భూకుంభకోణం

నెల్లూరు జిల్లాలో భారీ భూకుంభకోణం జరుగుతుందని, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే 1000 కోట్ల కుంభకోణం జరుగుతుందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. గురువారం నెల్లూరు టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శాశ్వత భూహక్కు చట్టం ప్రకారం 20 ఏళ్లుగా అనుభవంలో భూములపై ఆ పేదలకే హక్కులు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ చట్టాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన చుట్టుగా మార్చుకుని రూ.1000 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన ఆరోపణలు చేస్తూ ధ్వజమెత్తారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 6610 మందికి 5445 ఎకరాలు భూములకు పట్టాలు మంజూరు చేసినట్లు కాకాణి ప్రకటించారని, ఈ వివరాలను మేం సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా 3300 ఎకరాలను మాత్రమే పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ అధికారికంగా సమాచార మిచ్చారని ఆయన తెలియజేశారు. అప్పైన్మెంటు కమిటీ చట్టం ప్రకారం ఎమ్మెల్యే లందరూ అమోదించాల్సివుండగా కేవలం జిల్లా మంత్రి, ఇన్చార్జి మంత్రి, జేసీ, ఆర్డీఓ మాత్రమే సంతకాలు చేసివున్నారని ఆయన పేర్కొన్నారు. కుంభకోణాల రారాజు కాకాణి చెప్పిన ప్రకారం 5445 ఎకరాల్లో 3300 ఎకరాల పంపిణీ జరిగితే మిగిలిన 2145 ఎకరాల సంగతేంటి అని ఇక్కడే భారీ కుంభకోణం జరిగిందన్నారు. దశాబ్దాలుగా భూఅనుభవంలో ఉన్న పేదలకు బలవంతంగా నామమాత్రపు డబ్బులు ఇచ్చి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నాడని ఆయన ధ్వజమెత్తారు. పందల ఎకరాల భూములకు సంబంధించి రికార్డుల్లో కాకాణి తన బినామీల పేర్లు ఎక్కిస్తున్నాడని ఆయన ఆరోపించారు. పేదల భూములను కబ్జా చేయడం, బలవంతంగా లాక్కోవడం కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొత్తకాదని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నెల్లూరు నగర పరిధిలోని వావిలేటిపాడులో రూ.30 కోట్ల విలువైన 4.70 ఎకరాల దళితుల భూములను చెరపట్టాడని, ఏడుగురు దళితులకు సంబంధించిన ఆ భూములను విడిపించి తిరిగి వారికి ఇప్పించామని అయినా కాకాణికి సిగ్గురాలేదని దుయ్యబట్టారు. అందులో మళ్లీ 90 సెంట్ల భూమిని తాము శ్మశానానికి ఇచ్చామని చెబుతూ ఆ భూమిని దళితుల నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 3300 ఎకరాలు పోను మిగిలిన 2145 ఎకరాల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టాలని నేను జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మంత్రి అయినా, ఆయన మూతిమీద ఉన్నవి మీసాలైనా లబ్ధిదారుల జాబితా బయటపెట్టాలని ఆయన నవాల్ విసిరారు. మొన్న ఆ మీసాలు లేకనే వరదాపురంలో క్యాట్ పై నేను చేపట్టిన సత్యాగ్రహం పైకి హిజ్రాలను పంపడని ఆ రోజే ఆయన సంగతి బయటపడిపోయిందని ఎద్దేవా చేశారు. అసలు గ్రామసభలు పెట్టకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు. ఆ 2145 ఎకరాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎవరని ఆయన ప్రశ్నించారు, వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగలో అటు పొర్టు రోడ్డు, ఇటు హైవేకి మధ్య ఉన్న విలువైన భూములపైనా కాకాణి కన్నేశాడని ఆయన ఆరోపించారు. 1972లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన 102 ఎకరాల భూముల విషయంలో లిటిగేషన్ లేపాడని ఆయన ధ్వజమెత్తారు. శాశ్వత భూహక్కు చట్టం ప్రకారం ఆ 102 ఎకరాల భూములను అనుభవిస్తున్న పేదలకు హక్కులు కల్పించలేదన్నారు. ఇటీవల సస్పెండ్ అయిన తహసిల్దార్ ఐవిస్ ప్రసాద్ చేత అనాధీన భూమిగా రికార్డుల్లో నమోదు చేయించాడని, ఇప్పుడు అధికారులతో వారిని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకున్నాడని ఆయన పేర్కొన్నారు. ఎకర రూ.కోటి విలువ చేసే ఆ 102 ఎకరాల భూములను తన అల్లుడికి సంబంధించి కంపెనీ పేరుతో హస్తగతం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారని, మంత్రి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేస్తూ ప్రజలకు ద్రోహం చేయడం కొందరు అధికారులకు తగదు అని ఆయన అన్నారు. 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 70 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను చిన్నవివాదం కూడా లేకుండా డీకేటీ పట్టాలుగా మార్చాం అని ఆయన పేర్కొన్నారు. శాశ్వత భూహక్కు చట్టాన్ని ఇప్పుడు శాశ్వత భూదోపిడీ చట్టంగా మార్చి కాకాణి పేదల భూములను దోచుకుంటున్నాడని ఆయన ధ్వజమెత్తారు. ఉద్యమాల పుటగడ్డగా గుర్తింపు పొందిన సింహపురిని అవినీతికి అడ్డాగా, దోపిడీ దారుల గడ్డగా మార్చేయడం బాధాకరమని ఆయన అన్నారు. గ్రావెల్, ఇసుక, మట్టి, క్వార్జ్, చివరకు ఈ రోజు భూములు కుంభకోణం అన్నింటిలోనూ కాకాణి పాత్రే కీలకమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించిన మేరకు 5445 ఎకరాల మొత్తం వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుని తప్పించుకోవడం అలవాటు. చివరకు అధికారులే బాధ్యులవుతారని గుర్తుంచుకోండి అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పాదలకూరు తహసీల్దార్ స్వాతిముత్యం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఇటీవలే ఐవిస్ ప్రసాద్ పైనా సస్పెండ్ వేటు పడింది. ఐదుగురు జైళ్లకు వెళ్లారని గుర్తు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇన్ని కుంభకోణాలు జరుగుతుంటే కలెక్టర్ ఏం చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు. ఆయన ఐవిఎస్ అధికారి అనుకుంటున్నారా. లేక మంత్రి కింద కూలీ అని అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. మీసాలు మెలేసి ధైర్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిందిపోయి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేసేస్తుండటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేపల్లికి సంబంధించి మొత్తం వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 10 రోజుల్లో మొత్తం వివరాలు బయట పెట్టకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన చైనా పత్రిక "గ్లోబల్ టైమ్స్"

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థిక వృద్ధి, సామాజిక పాలన, విదేశాంగ విధానం పరంగా గణనీయమైన ప్రగతి సాధిస్తున్నదని ప్రశంసిస్తూ, బీజింగ్ నుంచి వెలువడే ప్రముఖ చైనా పత్రిక "గ్లోబల్ టైమ్స్" అరుదైన రీతిలో ఒక వ్యాసం ప్రచురించింది.

షాంఘైలోని పుడాన్ విశ్వవిద్యాలయంలో 'దక్షిణాసియా వ్యవహారాల అధ్యయన కేంద్రం' డైరెక్టర్ జాంగ్ జియాడాంగ్ ఈ కథనం రాశారు. భారతదేశం గత నాలుగేళ్లలో అద్భుత విజయాలు సాధించిందని ఈ వ్యాసంలో ఆయన ప్రశంసించారు. ఈ మేరకు భారత్ సాధించిన బలమైన ఆర్థిక వృద్ధిని, పట్టిన పాలనలో మెరుగుదలను, అంతర్జాతీయ సంబంధాలలో ముఖ్యంగా చైనాతో భారత్ వైఖరిలో మార్పును ఈ కథనం స్పష్టం చేస్తోంది. ఉదాహరణకు చైనా-భారత్ మధ్య వాణిజ్య అసమతౌల్యం గురించి ప్రస్తావిస్తూ - "దీన్ని తగ్గించడంలో భాగంగా భారత ప్రతినిధులు లోగడ చైనా చేపట్టే చర్యలపై ప్రధానంగా దృష్టి సాధించేవారు. అయితే, నేడు వారు భారత ఎగుమతి సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి పెడుతున్నారు" అని వ్యాసకర్త పేర్కొనడం గమనార్హం.

అలాగే స్వీయ వ్యూహాత్మక విశ్వాసాన్ని ప్రస్ఫుటం చేసే "భారత్ విజయాలను" ప్రోత్సహించడంలో దేశం అనుసరిస్తున్న ముందుచూపుగల విధానాలను ఈ వ్యాసం ప్రత్యేకంగా ప్రశంసించింది. అంతేకాకుండా తన సత్వర ఆర్థిక-సామాజిక ప్రగతితో "భారత విజయాల"ను మరింత వ్యూహాత్మకంగా, నమ్మకంగా మార్చడంలో ఎంతో క్రియాశీలత ప్రదర్శిస్తున్నదని పేర్కొన్నారు. ఇక "రాజకీయ, సాంస్కృతిక రంగాల విషయానికొస్తే పశ్చిమ దేశాలతో తన ప్రజాస్వామ్య ఏకాభిప్రాయాన్ని నొక్కి చెప్పడం నుంచి ప్రజాస్వామ్య రాజకీయాల్లో 'భారతీయ విశిష్టతను' నొక్కి చెప్పగల స్థాయికి ఎదిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం, ప్రజాస్వామ్య రాజకీయాల్లో భారత మూలాలకు మరింత ప్రాధాన్యం ఉంది" అని ఆయన వివరించారు.

ఇదంతా గమనిస్తే చారిత్రక వలస పాలన ముద్రను వదిలించుకుని రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచాన్ని ప్రభావితం చేయగల స్థాయికి ఎదగ డంపై భారత్ దేశానికిగల బలమైన ఆకాంక్ష ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వ్యాసకర్త పేర్కొన్నారు.

అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత విదేశాంగ విధాన వ్యూహాన్ని వ్యాసం కొనియాడింది. ఈ మేరకు దేశం అనుసరిస్తున్న బహుళ సమన్వయ విధానం సహా...రష్యా-ఉక్రెయిన్ వివాదంలో ఒకవైపు నిశిత వైఖరి ప్రదర్శిస్తూ, మరోవైపు అగ్రదేశాలైన అమెరికా, జపాన్, రష్యాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడాన్ని వ్యాస రచయిత ప్రస్తుతించారు.

అలాగే భారత విదేశాంగ విధానంలో వ్యూహాత్మక దృక్పథంలో మరొక మార్పును కూడా రచయిత ప్రస్తావించారు. ఈ వ్యూహం ఇప్పుడు అగ్రశక్తిగా ఎదిగే వైపు స్పష్టమైన అడుగులు వేస్తున్నదని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికా, జపాన్, రష్యా సహా ఇతర దేశాలు, ప్రాంతీయ సంస్థలతో భారత సంబంధాలకు తోడ్పడే బహుళ-సమన్వయ వ్యూహం దిశగా గళం వినిపించారు" అని ప్రొఫెసర్ జాంగ్ తెలిపారు.

భారత్ తనను తాను సదా ప్రపంచ శక్తిగా పరిగణించు కుంటున్నదని ఈ వ్యాసం పేర్కొంది. అయితే పదేళ్ల కన్నా తక్కువ సమయంలోనే బహుళ-సమతౌల్య నుంచి బహుళ-సమన్వయ విధానం వైపు మారిన భారతదేశం, నేటి బహుళ ధ్రువ ప్రపంచంలో ఒక ధ్రువంగా మారే వ్యూహం వైపు వేగంగా పయనిస్తోంది. చివరగా- "పరివర్తనాత్మక, బలమైన, సుదృఢ భారతం నేడు ప్రపంచ దేశాలు పరిగణనలోకి తీసుకోవలసిన నవ్య భౌగోళిక-రాజకీయ శక్తిగా మారింది" అని రచయిత స్పష్టం చేశారు.

ఈ విధంగా భారత పురోగమనం, ప్రధాన మంత్రి మోదీ వ్యూహాత్మక దృక్పథంపై గ్లోబల్ టైమ్స్ అరుదైన రీతిలో ప్రశంసలు గుప్పించింది. ప్రపంచంపై ఇనుమడిస్తున్న భారత ప్రభావాన్ని, అంతర్జాతీయ యవనికపై పాత్ర పోషణలో అది వేస్తున్న బలమైన ముద్రను ఈ వ్యాసం స్పష్టంగా సూచిస్తోంది.

బస్సు యాత్రను విజయవంతం చేయమని బిసిలకు పిలుపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పిలుపునిచ్చారు.

విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో నేడు జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని, విశాఖ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్‌కు పిలుపునిచ్చారు. ముఖ్యంగా బీసీలకు జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మేలును వివరిస్తూ తమ బీసీలంతా విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.

అందుకు మన్యాల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా సభను విజయవంతం చేస్తామని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుల మత బేధాలకు తావు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని తప్పకుండా బీసీ విభాగం తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

శ్రీ క్షేత్రంలో సుదర్శన హోమం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన హోమం భక్తిశ్రద్ధలతో గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాలు నడుమ చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రపంచ శాంతిని కోరుతూ సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గ బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

సమత కళాశాలలో 'స్పేస్ మేనేజ్మెంట్' గురించి అవగాహన సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాల వృక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో స్పేస్ మేనేజ్మెంట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల డీన్ & కరస్పాండెంట్ డాక్టర్ విజయ రవింద్ర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అవని ఆర్గానిక్స్ డైరెక్టర్ ఉమా గజపతి మాట్లాడుతూ ప్రస్తుతం మనం పండించే పంట, తినే తిండి అంతా రసాయన ఎరువులతో పండిస్తున్నారని అందువల్ల మన ఆరోగ్యం పాడవుతుందని కావున సహజ ఎరువులతో పండించడం వలన మన ఆరోగ్యం మనం కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. అనంతరం గ్రీన్ క్లైమేట్ టీం సెక్రటరీ జె.వి.రత్నం మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఖాళీగా ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని అపార్ట్మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత పూర్తిగా స్థలం లేకుండా పోతుందని అందుకనే అపార్ట్మెంట్లో ఉండేవారు మేడ పైన బాల్కనీలో ఉన్న స్థలాన్ని ఎలా వినియోగించాలి ఎలా కూరగాయలు, ఆకుకూరలు పండించాలో సవివరంగా తెలియజేశారు. తర్వాత కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో వృక్షశాస్త్ర విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిని రసాయన ఎరువులతో కాకుండా సహజ ఎరువులతో ఉన్న స్థలాన్ని వినియోగించుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి, బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో B.Sc HOD పి.పద్మజ, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు కె. రాజ ప్రవీణ, వృక్ష శాస్త్ర విద్యార్థులు మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి - ఏఐటియుసి డిమాండ్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా యలమంచిలి మున్సిపల్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె మూడో రోజుకు చేరుకుంది. జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమ్మెలో శుక్రవారం ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎన్.భద్రం పాల్గొని తన మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు రాత్రి, పగలు తేడా లేకుండా పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతుంటే, వారు చేస్తున్న సమాన పనికి సమాన వేతనం గాని, కనీస వేతనంగా రూ. 26 వేల చెల్లించడం లేదని, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తూ తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తానని చేసిన వాగ్దానం మర్చిపోవడం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ పర్మనెంట్ చేసి, వారికి గ్రాడ్యూటీ చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు, సి.హెచ్.వెంకటరమణ, డి.మహేష్, ఈ.చంద్రరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

జనసేన-టిడిపి ప్రభుత్వం చారిత్రాత్మక అవసరం

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిజం గెలవాలి యాత్రలో భాగంగా విశాఖ వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని శుక్రవారం నోవాటెల్ హొటల్లో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, చోడవరం జనసేన ఇంచార్జ్ పి.వి.ఎస్.ఎన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె నగరంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెతో మూర్తి యాదవ్ మాట్లాడుతూ నిజం గెలవాలి యాత్రలో భాగంగా చంద్రబాబు అరెస్ట్ సమయంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడం నారా కుటుంబ నిబద్ధతకు నిదర్శనమన్నరు. రాష్ట్రంలో ప్రస్తుతం టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడటం చారిత్రాత్మకమైన అవసరమని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన ప్రజలు విసిగి వేసారిపోయి మార్పు కోరుకుంటున్న సమయంలో టిడిపి జనసేన కలిసి పోటీ చేయడం హర్షణీయమని ఆమెతో అన్నారు. రాబోయే ఎన్నికలలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి తద్వారా రాష్ట్రంలో ప్రజలకు సుభిక్ష పాలన అందజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

పత్రికా సమావేశంలో పలు అంశాలపై ప్రస్తావించిన జనసేన నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శివాజిపాలెం క్యాంప్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. జనసేన నగర అధ్యక్షులుగా ముందు ముందు జరిగే కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధులు సహకారం అత్యంత కీలకం అని, అందరి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. రాబోవు రోజులలో పార్టీ అదేశాలు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విశాఖలో కొందరు నాయకులు విశాఖ సంపదను దోచుకున్నారని, వారికి రానున్న ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

సీఎం జగన్ నవరత్నాలు రెండు రత్నాలు విశాఖ తూరులో ఉన్నాయని, వారి వలనే ప్రభుత్వం నాశనం అవుతోందని, వారి వలనే అనేక మంది పార్టీకి దూరమవుతున్నారు అని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, పెద్దలు పవన్ కళ్యాణ్కి, నాగబాబుకి, మనోహరికి ధన్యవాదాలు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.

తనను విశాఖ నగర అధ్యక్షుడిగా నియమించిన పవన్ కల్యాణ్, నాగబాబుకి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

వారి అంచనాలను మించి పని అన్ని వార్డుల్లో తిరిగి పార్టీ పటిష్టం అందరి భాగస్వామ్యంతో పని పార్టీ ఆశయాలు, విధానాలు ప్రజల్లోకి తీసుకువెళతాను. ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పటిష్టం అవుతుంది. అందాల విశాఖ నగరం అభివృద్ధికి పవన్ కంకణం కట్టుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటాం. సీఎం జగన్ హయాంలో విశాఖ అభివృద్ధి, భోగాపురం ఏయిర్ పోర్టు సాకారం కాలేదు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక నిర్మాణం చేస్తాం. పండగ తరువాత వైసీపీని ఖాళీ చేస్తాం. ధనుంజయ రెడ్డి స్నేహితుడు, రైట్ హ్యాండ్ అయిన జీవికి చైర్మన్ పదవి ఇచ్చారు. ఎంఎల్సీ, జీవి వైసీపీకి రెండు రత్నాలు. ఉత్తరాంధ్ర, విశాఖకు ఈ రెండు రత్నాలు మాత్రమే. వైసీపీలో కాకి చేరాయి. గంటూ బినామీ కాదా కాకి? మరి బినామీని ఎలా చేర్చుకున్నారు. జీవి పార్టీ జెండా మోసాడా వైసీపీ ఆఫీసుకి వచ్చారా ఒక్క ధర్నాకు వచ్చాడా విశాఖలో ఖిల్లర్లు జీవి వల్ల ఏడుస్తున్నారు.

ఎంఎల్సీ, జీవి సెటిల్మెంట్ సైట్లు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ప్రసాద రెడ్డి మూడో రత్నం, ఈ రత్నం వల్లే వైసీపీకి ఎస్సీ, ఎస్టీ, బీసీలు దూరం అయ్యారు.ప్రసాదరెడ్డి మళ్లీ ఏసి అయితే అరాచకం తప్పదు. అంగన్వాడీ, పారిశుధ్య కార్మికుల సమ్మె మీద ప్రభుత్వ స్పందన లేదు. బూత్ స్థాయి నుంచి జనసేనను పటిష్టం చేస్తాయి. 20 నుంచి 30 శేదీ లోపు పార్టీలో భారీ చేరికలు వుంటాయి. పవన్ కళ్యాణ్ సి ఎం అవ్వాలని అభిమానులు కోరుతున్నారుగా అని ప్రశ్నించగా పవనే సి ఎం అవుతారు అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన పెద్దలు మూర్తి యాదవ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

నూకాంబికా ఆలయంలో ఘనంగా ధనుర్మాస భోజనాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోరిన కొర్కెలు తీర్చే కల్పవల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, ధర్మకర్తల ఆధ్వర్యంలో ధనుర్మాస అన్న సమారాధన కార్యక్రమం ఉదయం ఘనంగా నిర్వహించారు. సుమారు 400 మంది పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ కార్యక్రమం గత 15 సంవత్సరములుగా ధనుర్మాసంలో అమ్మవారి దేవస్థానంలో మూడవ లేదా నాలుగవ శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం చైర్మన్ మురళీకృష్ణ దంపతులు ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కొండూరు రవీంద్రనాథ్, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, బుద్ధ నర్సింగ రాజు, ఆదారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్ని బాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు మరియు ఎక్స్ ఆఫీసియో సభ్యులు యనమంద్ర శ్రీనివాసు, శ్రీ నూకాంబిక అమ్మవారి శుక్రవారం పంచామృత అభిషేకం భక్తులు, ఆదిబాబు అమావాస్య యూత్ సభ్యులు, అయ్యప్ప స్వాములు, శ్రీ నూకాంబిక అమ్మవారి భక్తులు, అర్చకులు, దేవ స్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాల అందజేత

విజయనగరం: అర్హత ప్రామాణికంగా జల్లెడ పట్టి మరీ లబ్దిదారులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోంది. వివిధ కారణాలవల్ల సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోయిన లబ్దిదారులను గుర్తించి వారికి ప్రతీ ఆరు నెలలకు ఒకసారి వివిధ పథకాలను మంజూరు చేస్తోంది. అర్హత ఉన్నవారు ఏ ఒక్కరు కూడా పథకాలకు దూరం కాకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇలా ఇప్పటి వరకు ఐదు సార్లు ప్రభుత్వం మిగిలిపోయిన లబ్దిదారులకు పథకాలను విడుదల చేసింది. దానిలో భాగంగా జిల్లాకు చెందిన 1820 మంది లబ్దిదారులకు సుమారు రూ.2.62 కోట్లు విలువైన పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. ఆడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేశారు. జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. జిల్లాలో బిసి కార్పొరేషన్ పరిధిలో వైఎస్ఆర్ ఇబిసి నేస్తం క్రింద 60 మందికి రూ.9లక్షలు, వైఎస్ఆర్ కాపునేస్తం క్రింద 25 మందికి రూ.3.75 లక్షలు, జగనన్న చేదోడు క్రింద 718 మందికి రూ.71.80 లక్షలు, రవాణా శాఖ ద్వారా వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం క్రింద 117 మందికి రూ.16.60 లక్షలు, మత్స్యశాఖ పరిధిలో మత్స్యకార భరోసా పథకం క్రింద 44 మందికి రూ.4.40 లక్షలు, విద్యాశాఖ ద్వారా జగనన్న అమ్మ ఒడి పథకం క్రింద 780 మందికి రూ.1.10 కోట్లు, చేనేత జౌళిశాఖ ద్వారా వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం క్రింద ఒక్కరికి రూ.0.24లక్షలు, సాంఘిక సంక్షేమం ద్వారా వైఎస్ఆర్ కల్యాణ మస్తు, షాదీ తోఫా పథకం క్రింద 75 జంటలకు రూ.45.95లక్షలు నగదును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి సంబంధించి మొత్తం 1820 లబ్దిదారులకు రూ.2కోట్ల, 62లక్షల, 13వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎ. కల్యాణ చక్రవర్తి, గ్రామ, వార్డు సచి వాలయాల నోడల్ అధికారి నిర్మలాదేవి, బిసి కార్పొరేషన్ ఇడి సెంటోజీరావు, ఇతర అధికారులు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లు తక్షణం నెరవేర్చాలి : టిడిపి యువ నేత కిషోర్ కుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సహేతుక డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని తెలుగు దేశం పార్టీ యువనేత ఆదారి కిషోర్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలోని నెహ్రూ చౌక్ కూడలి దగ్గర అంగన్ వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన శిబిరంకు ఆయన సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథానికి నిదర్శనం అంగన్వాడీలు అని, వాళ్ళని గౌరవంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. భారత దేశంలో అత్యంత ఓర్పు, సహనం, శక్తి ఉన్నవాళ్లు మహిళలేనన్నారు.

భారత దేశంలో గ్రామ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ సర్వేలు, సంక్షేమ పథకాలు పంచిణీ సహా అన్ని పనులూ కేవలం అంగన్వాడీలకే చెప్తారని, అలాంటిది వాళ్ళ కనీస డిమాండ్లను నెరవేర్చకపోవడం పాలకుల నిర్లక్ష్యం అన్నారు.

ఈ రాక్షస పాలనలో ఏ ఒక్క ప్రభుత్వ విభాగం కూడా సంతృప్తిగా లేవని, నాలుగున్నరేళ్ళ కాలంలో హామీలు అన్నీ తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దాడికి, రత్నాకర్కి ఘన స్వాగతం పలికిన అభిమానులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన అనంతరం మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, యువ నాయకులు దాడి రత్నాకర్ విజయవాడ నుంచి శుక్రవారం మధ్యాహ్నం అనకాపల్లికి విచ్చేసిన సందర్భంగా దాడి అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు రత్నాకర్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజబాబు, సిలపరెడ్డి బాబీ, ఆళ్ల ప్రవీణ్కుమార్, పీఏసీకే నాయుడు, కర్రి చినఅప్పలనాయుడు, సంబారు రమణ, రేబాక ఇంద్ర కుమార్, కోటిపల్లి శ్రీను, కాంట్రేగుల రవి, నందవరపు కుమార్, వేగి పవన్ కుమార్, సూరిశెట్టి బాల, సెంటుకోట కోదండపాణి, కొయిలాడ నాగు, కొణతాల పరదేశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడును ప్రత్యేకంగా కలిసిన దాడి వీరభద్రరావు, రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, యువ నాయకులు దాడి రత్నాకర్ ఉండవల్లిలో గల నారా చంద్రబాబునాయుడు నివాసంలో ప్రత్యేకంగా కలిసారు. ఈ మేరకు వారు ఒకరిని ఒకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఇంకా ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు మరియు తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే పోరాట యాత్రలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మెమెంటోను దాడి రత్నాకర్ చంద్రబాబునాయుడుకు అందజేశారు.

న్యాయవాదిపై రౌడీషీట్ నమోదు చేసి ఉలిక్కిపడ్డ పోలీస్ డిపార్ట్మెంట్

ప్రకాశంజిల్లా దర్శిలో 2022 సంవత్సరంలో జరిగిన ఓ హత్య కేసులో తండ్రి సోదరుడితో కలిసి నిందితుడిగా ఉన్నట్లు రికార్డ్ అయింది. ఇందులో నిందితుడిగా చేర్చబడిన రమణయ్య ఒంగోలులో లాయర్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. అయితే ఓ హత్యకేసులో నిందితుడిగా ఉన్నట్లు శేషం రమణయ్యపై దర్శి పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ తెరిచారు. అయితే తనపై అన్యాయంగా రౌడీ షీట్ తెరిచారని లాయర్గా ఉన్న శేషం రమణయ్య హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు విచారించి నివేదిక ఇవ్వాలని జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆదేశించింది. జిల్లా ఎస్పీ దీనిపై నివేదిక పంపించాలని దర్శి ఎస్సైకి రామకృష్ణకు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో రౌడీషీట్గా ఉన్న న్యాయవాది శేషం రమణయ్య దర్శి ఎస్ఐ రామకృష్ణను కలిశారు.

ఆ తరువాత తనపై రౌడీషీట్ తొలగించాలంటే ఎస్సై రామకృష్ణ రూ. 20 వేలు లంచం అడిగారని రమణయ్య ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ ప్రకారం రమణయ్యను దర్శి పోలీస్ స్టేషన్కు రూ. 20 వేలు ఇచ్చి పంపించారు. దర్శి పోలీస్ స్టేషన్లో రమణయ్య నుంచి రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్సై రామకృష్ణను ఏసీబీ డీఎస్పీ వల్లూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

ఎస్సై దగ్గర నుంచి రూ. 20 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. న్యాయవాదిపై ఉన్న రౌడీషీట్ను తొలగించేలా నివేదిక ఇచ్చేందుకు రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఎస్సై రామకృష్ణ ఏసీబీకి పట్టుబడడంతో పోలీసుశాఖ ఉలిక్కి పడింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో సిబ్బంది లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతుండటంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. సిబ్బంది అవినీతికి పాల్పడకుండా ఉండేందుకు శాఖాపరమైన చర్యలతో పాటూ నిఘాను మరింత పెంచాలని భావిస్తున్నారు.

జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అయోధ్య బాలరాముని అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయు కార్యక్రమం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జైశ్రీరామ్... జై జై శ్రీరామ్.... కృష్ణంరాజుపేట (డొకరపేట) రామాలయం నుండి అయోధ్య భవ్య రామ "అక్షింతలు"ను ప్రతి ఇంటికీ చేరవేయు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీరామ్ భక్త బృందం. కృష్ణంరాజుపేట, డొకర పేట, గుడ్డాల వారి కల్లాలు, మద్దిల పేట, సురాల వారి కల్లాలులో అయోధ్య బాల రామ "అక్షింతలను"పంపిణీ చేయడం జరిగింది. ఈ అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా పక్ష ఘన అభివృద్ధి చైర్మన్ భీమునిపట్నం జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, స్థానిక సర్పంచ్ గాడు వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను, గుడ్డాల ఎల్లయ్య, గాడు వెంకట్రావు, గాడు సన్యాసి నాయుడు, మద్దిల శివ మరియు కేబుల్ వెంకట్రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన రత్నాకర్ దంపతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టయినప్పుడు మనోవేదనతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన "నిజం గెలవాలి" అనే కార్యక్రమం శుక్రవారం గాజువాకలో నిర్వహించారు. దీనిలో భాగంగా యువ నాయకులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు గాజువాకలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు భువనేశ్వరితో రత్నాకర్ పలు అంశాలపై చర్చించారు.

నేడు జిల్లాలో కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా పర్యటన

విజయనగరం: కేంద్ర మత్స్య, పశుసంవర్థక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి పర్షోత్తమ్ రూపాలా శనివారం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. కేంద్ర మంత్రి జిల్లాలోని పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు చేరుకొని సాగర పరిక్రమంలో భాగంగా అక్కడి మత్స్యకారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను ఉద్దేశించి అమలు చేస్తున్న పి.ఎం. మత్స్యవందన యోజన తదితర పలు పథకాల అమలు తీరును తెలుసుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

పేదల పెన్నిధి - సుపరిపాలన వారధి జగనన్న : అవంతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 7వ వార్డు లో నూతన పెన్షన్ లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

పర్యటన కు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు కి నాయకులు స్థానికులు సాదర స్వాగతం పలకడం జరిగింది.

కార్యక్రమం లో బాగంగా ఇచ్చిన మాట చొప్పున నూతన పెన్షలు పెంచినందుకు గానూ సంతోషం తో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి అవ్వా తాతలు పాలాభిషేకం చేసి జై జగన్ జై అవంతి నినాదాలు పలుకుతూ రావాలి జగన్ కావాలి అవంతి అంటూ చేతులెత్తి ఇరువురి నాయకత్వాన్ని ప్రజలు బలపరిచడం జరిగింది.

అనంతరం నూతనంగా పెంచిన 3000 రూ పెన్షన్ లు సు అవ్వా తాతలు కు అవంతి చేతులు మీదుగా అందిస్తడం జరిగింది.

అనంతరం కార్యక్రమం కి విచ్చేసిన ప్రజలకు అవంతి - వార్డు ప్రెసిడెంట్ పోతిన శ్రీను - 5వ వార్డు పోతిన హనుమంతు రావు చేతులు మీదుగా అతీయ ప్రేమ విందును అందరికి వడ్డించడం చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - 7వ వార్డు వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

లక్ష పుష్పాలతో కనకమహాలక్ష్మి అమ్మవారికి ముత్తైదువుల పూజలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు లక్ష పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచే చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి 1008 మంది మహిళలు ఈ లక్ష పుష్పాల వ్రతంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

అత్యంత ఘనంగా కనకదుర్గమ్మ అనుపు మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెంలో శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. 52 రోజులుగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాంగ్రేసుల శ్రీరామ్, గురు భవాని మద్దాల శ్రీను, ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం అనుపు మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో, జాతరకళాకారుల, వివిధ దేవతామూర్తుల నృత్యప్రదర్శన, గిరిజన నృత్యం, కేరళ వాయిద్యాలు, తదితర 18 నేల వేషాలతో భక్తులను అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. గవరపాలెం గంగరావి చెట్టు వద్ద నుండి అనకాపల్లి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. ప్రజలు రోడ్లపై బారులు తీరి అమ్మవారి భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు కార్యక్రమంలో కె. సుబ్బు, కే.వెంకట, బి. వర, వి.మహేష్, ఎం.గోపి, బి.ఆది, ఎం.సుబ్బు, పి.యుగంధర్, కే.సాంబ, బి.గంగాధర్, డి.కుమార్, కే.శంకర్రావు, ఎం.నగేష్, శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరానికి శ్రీకారం

అమరావతి: ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరించాటానికి చర్యలు తీసుకుంటామని మంత్రుల సబ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఆర్టీసీ వైస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్.దేవరాజులు, జి.శ్రీనివాసరావుల అధ్యర్యం లో రాష్ట్ర కమిటీ బృందం మంత్రి బొత్స సత్యనారాయణ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు అయిన కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పండుగలోపే త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర ఆర్థిక పరమైన అంశాలు పరిష్కరానికి కృషి చేస్తానని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.రాజేంద్ర, రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు జి.వి.రావు, రవిబాబు, జానీ, జి.రాధాకృష్ణ, ఉప ప్రధాన కార్యదర్శులు జి.పి.రావు, టి.రవి శంకర్, కమిటీ సభ్యులు పి.వి.రావు, ఎం.ఎస్.రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని.వారిలో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించుటకు కృషి చేయాలని డిప్యూటీ డి ఈ ఓ పి.అప్పారావు అన్నారు.శుక్రవారం నాడు మండలంలో లాలంకోడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల అభ్యసనా స్థాయిని పరిశీలించి శ్రద్ధగా చదివి,మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులు ట్యాబ్ లలో బై జ్యుస్ అందిస్తున్న కంటెంట్ ను ఏ విధంగా అవగాహన చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల హెచ్ ఏం ఉపాధ్యాయులతో సమీక్షలు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ ను సక్రమంగా అమలు చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ 2 వి.సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఏపీ భూహక్కుల చట్టాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న ఆందోళనలో భాగంగా శుక్రవారం చిన్న, సన్నకారు రైతులకు నష్టం చేకూర్చే ఎపి భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ కోర్టు ఆవరణ నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు బైక్ పై ర్యాలీగా వెళ్ళి అక్కడ మానవహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వం దిగి వచ్చి ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాస్, లాలం రమణ మూర్తి, టి.సత్య నారాయణ, దూళి సూకరాజు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

చోడవరం నియోజకవర్గం 1882 కోట్లతో అభివృద్ధి చేశా

ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ ఆయన అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో చోడవరం నియోజకవర్గంలో 1882 కోట్ల రూపాయలతో రోడ్లు, పాఠశాలలు, వైద్యం, వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. వెంకన్న పాలెం నుండి రోలుగుంట మండలం వేలంకాయల పాలెం వరకు ఉన్న వి.ఎన్ రోడ్డు అభివృద్ధి కొరకు 110 కోట్లు మంజూరు చేయించా నని రోడ్డు పనులు జోరుగా జరుగుతున్నాయని తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, భవనాలు అభివృద్ధి చేయటం జరిగిందని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నియోజక వర్గంలో అన్ని గ్రామాలకు ఇంటింటికి కుళాయిలకు 158 కోట్ల రూపాయలు విడుదల చేయించానని తెలిపారు రాష్ట్రంలో చోడవరం నియోజక వర్గానికి జలజీవన్ మిషన్లో అత్యధికంగా నిధుల మంజూరయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ సొంత భవనానికి 35 కోట్లు నిధులు మంజూరు చేయించి జన్వవరంలో నిర్మిస్తున్నామన్నారు.

నియోజక వర్గంలో వివిధ గ్రామాల ఆలయాల అభివృద్ధి టీటీడీ నిధులు సీజి ఆఫ్ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పరచామని వివరించారు 170 కోట్లు నష్టాలతో తెలుగుదేశం ప్రభుత్వం అప్పగించిన చోడవరం షుగర్ ఫ్యాక్టరీని 80 కోట్లు ప్రభుత్వం గ్రాంట్ గాను పేరుకుపోయిన నిల్వలను ప్రభుత్వ సంస్థలకు విక్రయించడం ద్వారా మరొక 50 కోట్లు రాబట్టడం ద్వారా ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు 40 కోట్లకు తగ్గాయన్నారు రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న అన్ని షుగర్ ఫ్యాక్టరీలు మూతపడగా ఒక్క చోడవరం మాత్రమే కొనసాగుతుందని గుర్తు చేశారు చోడవరంలో డిగ్రీ కాలేజి పోస్ట్ గ్రాడ్యుయేషన్, పాలిటెక్నికల్ కాలేజిలు మంజూరు చేయించి చోడవరం విద్యాహబ్‌గా తయారు చేశానని గర్వంగా చెప్పారు ఇంకను రావికమతం మండలం గర్నికం బుచ్చయ్యపేట మండలం కే.పి.అగ్రహారం వద్ద 133 కెవి విద్యుత్ సబ స్టేషన్లు మంజూరు, కొమ్మలపూడి వద్ద ఎస్ ఈ జెడ్ మంజూరు హామీలను ఇంకనూ ప్రతిపాదన దశలో ఉన్నాయన్నారు క్యాబినెట్లో తనకు స్థానం లేకపోవడం వలన సబ్బవరం నుంచి తుని వరకు నేషనల్ హైవే రోడ్డు మంజూరైన పక్షంలో చోడవరం పట్టణీకరణంగా అభివృద్ధి చెంది విద్య, వైద్యం, వ్యాపార, ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆదిమూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ్, మండల యువజన నాయకులు శీలం కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

సాదర స్వాగతం
ఫ్రెండ్స్ కామెడీ క్లబ్
విశాఖపట్నం మరియు హైదరాబాద్
12వ వార్షికోత్సవ ఆహ్వానము
ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించు వినోదాల విందులో భాగంగా
"నవ్వుకుందాం రండి" (అవధాన రూపకం)
184వ ప్రదర్శన (పేరడి అవధానం)
సోల్లొనువారు:
జె.ఎల్. నరసింహం, (హాస్యావధాని), కె.ఎల్. కామేశ్వరరావు, (సమన్వయ కర్త)
బి. మోహన్ కృష్ణ, (అప్రస్తుతం), ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, (నిర్వాహన)
పృచ్ఛకులు : నందూల రామకృష్ణ, డా॥ రజని, దేవిడ్‌రాజు,
జబర్దస్త్ ప్రకాష్, శివజ్యోతి, తులసి గణేష్, బవ్వాది లక్ష్మి
ముఖ్య అతిథులు :
శ్రీ దాడి సత్యనారాయణ గారు, ఎ.పి మా అధ్యక్షులు
శ్రీ తిలక్ పట్నాయక్, ట్యాక్స్ కన్‌సల్టంట్, ఎన్‌లిచ్ (ప్రెసిడెంట్)
శ్రీ బి. మల్లాద్రి, రిటైర్డ్ జి.ఎమ్, స్టీల్ ప్లాంట్,
డా॥ పురుషోత్తమ్, ఎల్జీ హోమియోపతి,
శ్రీ బాదంధీర్ సాయి, రంగసాయి గ్రంథాలయం
వేదిక :
పౌర గ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం.
తేది : 07-01-2024, సమయం : సా॥ 6.30 ని॥ల నుండి 9.00 గం॥ల వరకు
అందరూ ఆహ్వానితులే
ఇట్లు
ఎమ్.వి. సుబ్రహ్మణ్యం,
వ్యవస్థాపక అధ్యక్షులు, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్.
ఫోన్ : 9177363068, 9440115268

జిల్లాలో 3,937 మందికి ద్వైవార్షిక సంక్షేమ ఫలాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హత ఉండి కూడా సాంకేతిక కారణాల వల్ల గతంలో ఆర్థిక సాయం పొందలేకపోయిన లబ్ధిదారుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పిస్తూ వివిధ పథకాలను మంజూరు చేసింది. దానిలో భాగంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంబంధిత నిధులను విడుదల చేశారు. లబ్ధిదారుల ఖాతాల్లో ఆయా మొత్తాలను జమ చేశారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ నష్టపోవడానికి వీలు లేదని పేదలకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. నవరత్నాలు - ద్వైవార్షిక నిధుల విడుదలలో భాగంగా వివిధ పథకాల కింద విశాఖపట్నం జిల్లా నుంచి 3,937 మంది ఆర్థిక లబ్ధి పొందారు.

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎమ్మెల్సీలు పండుల రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున, వివిధ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు అన్లైన్ ద్వారా కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

ముఖ్యమంత్రి ప్రసంగం, నిధుల విడుదల అనంతరం జిల్లాకు చెందిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా నమూనా చెక్కును అందజేశారు.

3,937 మందికి ఆర్థిక ప్రయోజనాలు

అర్హత ఉండి కూడా గతంలో ప్రయోజనాలు పొందలేని లబ్ధిదారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరొకసారి అవకాశం కల్పించామని జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. జూన్ నుంచి డిసెంబర్ మాసం వరకు ద్వైవార్షిక నిధుల మంజూరులో భాగంగా జిల్లా నుంచి 3,937 మంది లబ్ధి పొందారని తెలిపారు. ఈబీసీ నేస్తం కింద 132 మందికి రూ.19,80,000, అమ్మ ఒడి కింద 1,948 మందికి రూ.2,77,11,443, చేదోడు పథకం కింద 1,118 మందికి రూ.1,11,80,000, వైఎస్సార్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా కింద 100 జంటలకు 67,95,000, కాపు నేస్తం కింద 74 మందికి రూ.11,10,000, మత్స్యకార భరోసా కింద 256 మందికి రూ.25,60,000, వాహన మిత్ర కింద 309 మందికి రూ.44,90,000 మేర ఆర్థిక ప్రయోజనాలు పొందారని వివరించారు. ఆయా నిధులను వారి ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికుల ధర్నా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లాలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డుల బకాయి జీతాలు చెల్లించాలని అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏపీ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.

గ్రామ పంచాయతీల్లో నెలకు 3000 నుండి 6000 రూపాయల వేతనాలతో ప్రభుత్వం పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులతో పని చేయించుకుంటోందని, నేటికీ మూడు నెలల అయిందని, 13 నెలలుగా జీతాలు రాని పంచాయతీలు జిల్లాలో అనేకం ఉన్నాయని ఇచ్చే జీతం కూడా నెలల తరబడి చెల్లించకపోవడంతో పంచాయతీ కార్మికులు ఎలా బ్రతుకుతారని కావున తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పంచాయతీ కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు స్కీముల పేరుతో ఖర్చు చేస్తున్న గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తున్న పంచాయతీ కార్మికులు మాత్రం ఆకలి పస్తులతో ఉంటున్నారని, కరోనా కాలంలో పారిశుద్ధ్య కార్మికుల్ని దేవుళ్లగా పొగిడిన ప్రభుత్వాలు నేడు జీతాలు ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నాయని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకి విపరీతంగా పెరిగాయని, పంచాయతీ కార్మికుల జీతం మాత్రం నెలకి 3000 నుండి 6000 మాత్రమే ఇస్తున్నారని ఇప్పటికి అనేక పంచాయతీలో నెలల తరబడి జీతం బకాయిలు ఉన్నాయని, అనారోగ్యం పాలైన పారిశుద్ధ్య కార్మికుల్ని ఆదుకునే దిక్కేలేదని, బ్లీచింగ్లు పడి శరీరం గాయాల పాలవుతోందన్నారు. గతంలో యూనిఫామ్, చెప్పులు, గ్లౌవ్సులు ఇచ్చేవారని నేడు ఎటువంటి రక్షణ పరికరాలూ ఇవ్వడం లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బకాయి జీతాలు చెల్లించి పారిశుధ్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు పలివెల చిన్నారావు, జిల్లా నాయకులు ముులకలపల్లి అప్పలరాజు, మహేష్, అప్పారావు, ఈశ్వరరావు, విజయ్ కుమార్, మహేష్, పరదేశి, చంద్రరావు, సన్యాసి నాయుడు, దేవుడు, తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

25వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల ఆందోళన

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): రాంబిల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడి టీచర్స్, ఆయాలు చేస్తున్న ఆందోళన శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జి.దేముడు నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, 25 రోజులుగా శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న, రాష్ట్ర వైయస్సార్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చెప్పినా ఈ ప్రభుత్వాలకు చెవికి ఎక్కడం లేదు అంటే, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి, అంగన్వాడీలు చేస్తున్న న్యాయపోరాటానికి స్పందించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు, బద్ది మంగ, ఎస్.సుజాత, బి.నూకరత్నం, శేషారత్నం, సావిత్రి, రమణమ్మ, సంతోష, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వాహన చోదకులకు అవగాహన కల్పించిన డిటిఓ సిబ్బంది

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): శుక్రవారం అనకాపల్లి డి టి ఓ ఆఫీసులో పనిచేస్తున్న టి. రాజన్న, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ, మోటార్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. శిరీష వారి సిబ్బందితో కలిసి రహదారి భద్రత పై ఫోర్ వీలర్ మరియు టూవీలర్ వాహనదారులను ఆపి సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరిచి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ఎలా రక్షించబడతారో తెలియజేశారు. అలాగే ఎన్టిపిసి నుంచి సబ్బవరం వైపు ఫ్లయాష్ లోడుతో వెళ్లే భారీ వాహనాలను, టార్పలిన్ లేని వాహనాలను ఆపి కేసులు రాయడం జరిగింది. డ్రైవర్లతో టార్పలిన్ కంపల్సరీగా కప్పాలని తెలియజేశారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676